18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 30 అక్టోబర్ 2024 | పేజీలు 14



కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో
# చిత్తశుద్ధితో పని చేయాలి

**కేంద్రం, రాష్ట్రం నుంచి జిల్లాకు ఎక్కువ నిధులు తీసుకొచ్చేందుకు అధికారులు కృషి చేయాలి**

**అనంతపురం పార్లమెంట్ సభ్యులు, దిశ చైర్మన్ అంబికా లక్ష్మీనారాయణ**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురం మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు మరియు దిశ చైర్మన్ అంబికా లక్ష్మీనారాయణ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం జిల్లా అభివృద్ధి

మిగతా 2లో




# టపాస్ రెడ్డి

అనంత బాణాసంచా వ్యాపారాన్ని శాసిస్తున్న వైనం

## జీరో బిజినెస్..!

గతంలో పెద్దగా ఆయన పేరు ఎవరికి తెలియదు. ఎప్పుడైతే అడ్డదిడ్డ నిబంధనలతో ట" పాస్ అయ్యాడో. ఇక ఆయన పేరు కూడా ఫెడ్.. రెడ్డి, టపాస్ రెడ్డిగా అనంతలో పిలవబడ్డాడు. అంతే ఇంకేముంది ఎక్కడ టపాస్ పేలాలన్నా ఈయన ముద్ర పడాల్సిందే. అది ఏ సమయంలో నైనా సరే ఆఖరికి దీపావళి పండుగ రోజు కూడా ఈ రెడ్డి బాంబు పేలాల్సిందే అనే స్థాయికి చేరుకున్నాడు.



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

- ఒక రిటైల్ షాప్ అనుమతితో 3 కౌంటర్లు
- బోర్డులో జీఎస్టీ ఉన్న.. బిల్లులు ఇచ్చిన దాఖలాలు శూన్యం
- దుకాణాల ఏర్పాటు జాప్యానికి మూల సూత్రధారి
- అన్నీ తెలిసినా రెవెన్యూ, పోలీస్, కమర్షియల్, జీఎస్టీ శాఖల అధికారులు మౌనం

02

దొంగ, దొంగ

వక్రమార్కులలో వణుకు పుట్టించిన తాజా, మాజీ కార్యదర్శి నోటీసులు

# దో"భూ"చులాట!!



**అనధికారిక వెంచర్లలో ప్లాట్ల రాళ్లు , నిర్మాణాల తొలగింపులో అధికారుల మీన మేషాలు?**

**ఎట్టకేలకు అనధికారిక వెంచర్‌కు పంచాయతీ నోటీసులు**

**అనధికారిక వెంచర్‌లో ఆగని ప్లాట్ల భూ క్రయ" విక్రయాలు**

చర్యలకు అహుడా సన్నద్ధం, నేడో రేపో హెచ్చరిక బోర్డు ఏర్పాటుకు శ్రీకారం

**దొంగ దొంగ అంటే అదిగో అదిగో అంటూ ఒక వేలు అటువైపు చూపించినట్లుగా తయారైంది అనంతపురం రూరల్ పరిధిలోని వడియం పేటలో అక్రమ వెంచర్ నిర్వహణదారుల ప్రోత్సహింపు వ్యవహారం. కళ్ళముందే ప్రభుత్వానికి నష్టం జరుగుతున్నా కక్కుర్తి పడడం మాత్రం కొందరు అధికారులు మానుకోలేదట.**

అనంతపురం, రూరల్, మేజర్ న్యూస్



04 పేజీలో

దౌడ్.. దౌడ్.. అంటున్న
# ఆ నలుగురు నాయకులు

ఎన్నికలు ముగియడంతో నాయకులు కనుమరుగు

నియోజకవర్గాన్ని నాయకుడిని నిమియమించలేని స్థితిలో పార్టీ అధిష్టానం




సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్, మేజర్‌న్యూస్ :

ఉన్నన్నాళ్లు కదిరిని దోచుకున్నాం.. ప్రస్తుతం రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చింది. ఇక మన ఆటలు సాగువు..ఇక పరుగెత్తాల్సిందే.. అంటూ ఆ నలుగురు నాయకులు గత నాలుగు నెలలుగా దౌడ్..దౌడ్ అంటూ ఇప్పటికే పరుగులు పెట్టేశారు.

కదిరి పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా వందల కోట్ల విలువ చేసే క్రిస్టియన్ ఆస్తులను నలుగురు నాయకులు దర్జాగా ఆక్రమించుకొని, ఆపై అమ్మేశారు. వందల కోట్ల ఆస్తులు కబ్జా పాలైనా అధికారులు ఎలాంటి చలనం లేక.. వైసీపీ ప్రభుత్వం హయాంలో వారికే వత్తాసు పలికారు. కదిరి పట్టణంలో క్రిస్టియన్ సోదరులకు సంబంధించి ఆస్తుల కాపాడేందుకు మొదటి నుండి నేటి వరకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఎంతో

మిగతా 3లో

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై
# ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి

జిల్లా ఎస్పీ పి.జగదీష్

**పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు**

**పోలీసు సిబ్బంది, కుటుంబ సభ్యులకు ఉచితంగా ఈసిజి, 2 డి ఎకో, డెంటల్ , కంటి పరీక్షలు, బిపి, తదితర పరీక్షలు నిర్వహించిన వైద్య బృందం**

**వైద్య శిబిరంలో పాల్గొన్న వివిధ ఆసుపత్రుల డాక్టర్లు, జిల్లాలోని పలువురు పోలీసు అధికారులు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపు నిచ్చారు. పోలీసు అమరవీ రుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలు ఆవరణలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహిఒచారు. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారభించారు. అనంతరం ఎస్పీ సైతం జనరల్ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో పోలీసు సిబ్బంది, కుటుంబ సభ్యులకు ఉచితంగా ఈసిజి, 2 డి ఎకో, డెంటల్ , కంటి పరీక్షలు, బిపి, తదితర పరీక్షలు ఆయా విభాగాల వైద్యులు, సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం పోలీస్ సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 21 నుండి 31 వ తేదీ వరకు ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

మిగతా 04




## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శింగనమల విద్యార్థులు

### పోటీలలో మంచి ప్రతిభ కనపరచిన శింగనమల జెడ్పీ విద్యార్థులు

**శింగనమల,మేజర్ న్యూస్** : అనంతపురం జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఆర్చరీ పోటీలలో శింగనమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ ప్రదర్శించారు. అండర్ 14 రికర్వ్ విభాగంలో దాసరి హాసిని మొదటి స్థానం సాధించగా అండర్ 17 విభాగంలో ముంటి మడుగు లావణ్య రెండవ స్థానం సాధించారు.అండర్ 19 ఇండియన్ రౌండ్ రెండవ స్థానంలో దండువారిపల్లి నిహారిక, అండర్ 14 రికర్వ్ విభాగంలో వెంపలాకుల సుస్మిత మూడవ స్థానం,అండర్ 14 రికర్వ్ విభాగంలో వెన్నపూస శృతి నాలుగో స్థానం సాధించగా, అండర్ 17 రికర్వ్ విభాగంలో బెస్త దీపిక నాలుగవ స్థానం, అండర్ 19 ఇండియన్ రౌండ్ విభాగంలో బోడగానిదొడ్డి కార్తీక్ నాలుగో స్థానం సాధించినట్లు ఉపాధ్యాయ బృందం తెలియజేశారు.వారంతా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవడం జరిగింది.వీరందరిని పలువురు అభినందించడం జరిగింది.

## రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో రాణించిన ఎంజెపి విద్యార్థినులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఎస్ జి ఎఫ్ యోగా పోటీలలో మహాత్మా జ్యోతి బాపూలే (ఎంజెపి) విద్యార్థులు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. హీరేహాళ్‌లో ఉన్నా ఎంజెపి విద్యార్థులు జిల్లాస్థాయిలో యోగ అండర్ 14 విభాగంలో వి.ఉష, సి.సవత్రి, ఏం.కుందన యోగ పోటీల్లో రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎంపిక కాగా, నెల్లూరులో నవంబర్ 2, మూడో తేదీ జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపల్ సాజిదా, ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఎంపికైన ప్రిన్సిపల్, పిఈటి రోజా అభినందించారు.

## రాయలసీమ నాటక రచన పోటీలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**: రాయలసీమ సమాజం – జీవన సంస్కృతి నేపథ్యంగా ఏకాంకిక, నాటిక, నాటక రచనాపోటీలలో రచయితలు పాల్గొనాలని రాయలసీమ సాంస్కృతిక వేదిక సమన్వయకర్త డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి పేర్కొన్నారు. డా.ఎం.రమణారెడ్డి స్మారకంగా నిర్వహిస్తున్న ఈ రాయలసీమ నాటక రచనా పోటీలకు రాసే రచయితలు డిసెంబరు నెల లోపు రచనలు పంపాలని కోరారు. పదహేనువేల రుపాయాల నగదు బహుమతులు న్యాయనిర్ణేతల నిర్ణయం మేరకు అందచేస్తాము. వివరాలకోసం 99639 17187 సంప్రదించాలని తెలిపారు.

## గొర్రెలు, మేకలలో ఉచిత సామూహిక నట్టల నివారణ కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : బెలుగుప్ప మండల పరిధిలోని శిర్పి కొట్టాల గ్రామము నందు 1458 జీవాలకు నట్టల నివారణ మందులు ఉచితంగా త్రాగించడం జరిగిందని డాక్టర్ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమం శిర్పి సర్పంచ్ లలిత భర్త భూపతి ఆధ్వర్యంలో ప్రారంభించబడింది. అనంతరం వారు మాట్లాడుతూ నట్టల నివారణ మందు తాగించడం ద్వారా గొర్రెల పెరుగుదల బాగుంటుంది అని, రోగాలు తగ్గుతాయని, కనుక పంచాయతీలోని ప్రతి గొర్రెల కాపరి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సునీల్ కుమార్, రాధాకృష్ణ, శ్యామ్,హరి చౌదరి, ఇతర నాయకులు, గొర్రెల కాపరులు, పశువైద్య సిబ్బంది సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో చిత్తశుద్ధితో పని చేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఎంపీ మరియు దిశ చైర్మన్ అంబికా లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించగా, సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, నగర పాలక సంస్థ మేయర్ వసీం, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఏ.మలోల, జడ్పి సిఈఓ వెంకట సుబ్బయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఎంపీ దిశ చైర్మన్ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలయికతో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతోందని, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. జిల్లాలో పాడి రైతులకు మేలు కల్పించే పశువుల పాకలపై( కౌషెడ్స్) వీలైనంత ఎక్కువ దరఖాస్తులు తీసుకోవాలని, వాటిని కేంద్రం నుంచి మంజూరు చేయించే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు. జిల్లా ప్రధాన కేంద్రంలోని సర్వజన ఆసుపత్రికి ఎంపీ నిధులతో విశ్రాంతిభవన ఏర్పాటుపై ప్రతిపాదనలు ఇదివరకే కోరడం జరిగిందని, వాటిని త్వరితగతిన సిద్ధం చేయాలన్నారు. ట్రామా కేర్ సెంటర్ ని కూడా మంజూరు చేయించేలా చొరవచూపాలని జిల్లా కలెక్టర్ ఎంపీకి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో వివిధ ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్యులు పనివేళల్లో తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

### రైతులను ఆదుకోవాలి

**-జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ**

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కురిసిన కాల వర్షాలకు వేరుశనగ, వరి పంటలకు నష్టం జరిగిందని, పశువులు మృతి చెంది పాడి రైతులు తీవ్రంగా నష్టపోయారని, రైతులు అందరినీ ఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శివరామిరెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ లో పంటల సాగు తగ్గుతోందని, వ్యవసాయ శాఖ పరిధిలో అమలు చేస్తున్న కార్యక్రమాల పట్ల రైతులకు తెలియడం లేదని, అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డ్వామా పిడి సలిం భాష, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యరావు, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, డిసిఓ అరుణకుమారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథ రెడ్డి, డిఈఓ ప్రసాద్ బాబు, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యువో రామాంజనేయులు, సర్వే ఏడి రూప్ల నాయక్, రెడ్స్ సంస్థ భానుజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## టపాస్ రెడ్డి..!!

▸▸ మొదటి పేజీ తరువాయి



### అనంత బాణాసంచా వ్యాపారాన్ని శాసిస్తున్న ఆ రెడ్డి

ఆ రెడ్డి అదే.. టపాస్ రెడ్డి చెప్పింది వేదవాక్కు. జిల్లాలో మిగిలిన వారు ఈ వ్యాపారం చేయాలంటే అంత ఆషామాషీ విషయం కాదు. మిగిలినవారు ఈ వ్యాపారంలో రాణించకుండా ఎక్కడికక్కడ అడ్డుకట్ట వేయడంలో సిద్ధహస్తుడు. వాస్తవానికి హెూల్ సేల్ లైసెన్స్, మరో దుకాణానికి రిటైల్ లైసెన్స్ తెచ్చుకున్న ఇతను మూడు కౌంటర్ల ద్వారా పరిమితికి మించి విక్రయాలు సాగిస్తున్నాడు.

### జీరో బిజినెస్.. బోర్డుపై జిఎస్టి నెంబర్.. బిల్లు ఇచ్చిన దాఖలాలే ఉండవు..




బాణాసంచా వ్యాపారంలో ఉన్న లొసుగులు తెలుసుకున్న ఆ రెడ్డి జిల్లాలో జీరో బిజినెస్ చేస్తున్నాడన్న ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఈయన వ్యాపారం ఎలాంటి కనీస నిబంధనలు పాటించకున్నా ఏ ఏడాదికి ఆ ఏడాది వ్యాపారం మాత్రం పెరుగుతూనే ఉన్నదట. పబ్లిసిటీ కోసం పేరుకు బోర్డుపై జిఎస్టి నంబర్ ముద్రించినా.. వేలాది రూపాయలు వ్యయం చేసి కొనుగోలు చేసిన బాణాసంచాకు మాత్రం బిల్లులు ఇచ్చిన దాఖలాలు లేవని కొనుగోలుదారులు గగ్గోలు పెడుతున్నారు.

### మిగిలిన షాపులో ఏర్పాటు జాప్యానికి మూల సూత్రధారి..?

దీపావళి పర్వదినం వచ్చిందంటే దాదాపు ఐదారు రోజులు ముందుగా బాణాసంచా విక్రయాలు జరిగేవి. అయితే అనంత జిల్లా కేంద్రం బాణాసంచా వ్యాపారంలో పాతుకుపోయిన ఆ రెడ్డి మిగిలిన వారికి వ్యాపారాలు కాకుండా మోకాలు అడ్డుతున్నాడు. దీపావళి పర్వదినానికి కేవలం రెండు రోజుల ముందు మాత్రమే మిగిలిన షాపులు ఏర్పాటు చేసుకున్న వారు విక్రయించేలా అనుమతులు పరిమితం చేయడంలో ఈయన చక్రం తిప్పినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. కేవలం రెండు రోజుల షాపు నిర్వాహణకు రూ.12 వేలకు బదులుగా రూ. 35 వేలు వసూలు చేస్తున్నారు. బాణాసంచా స్టాక్ నిర్వహణపై ఆంక్షలు విధిస్తున్నారు. 8 అడుగుల స్థలంలో మాత్రమే రేకుల షెడ్డు ఏర్పాటు చేయాలని, దాదాపు పది అడుగులు గ్యాప్ ఉండాలని చెబుతున్నారు. దాదాపు 110 షాపులకు పైగా ఈసారి అనుమతి లభించింది. వీరంతా లక్షలాది రూపాయలు ఖర్చు చేసి బాణాసంచా కొనుగోలు చేస్తున్నారు. మరి రెండు రోజుల వ్యవధిలో మాత్రమే విక్రయాలు చేస్తే.. కనీసం పెట్టుబడిన చేతికి వస్తుందా..? మరి ఆ రెడ్డి కోసం పదుల సంఖ్యలో వ్యాపారులను నష్టాల ఊబిలోకి దింపడం కాదా..?

### తిలా పాపం తల పిడికెడు..

ఈ బాణాసంచా వ్యాపారంలో ఆ రెడ్డి రూ.కోట్లకు పడగలెత్తాడు. తాను తప్ప ఈ వ్యాపారంలో ఎవరూ రాణించకూడదన్న దురుద్దేశంతో కమర్షియల్ టాక్స్, అగ్నిమాపక శాఖ, పోలీస్, రెవెన్యూ, జిఎస్టి అధికారులకు మామూళ్లు పంపుతున్న కారణంగా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇతర వ్యాపారులు అంటున్నారు. దీపావళి పండుగ సీజన్లో వారం రోజుల వ్యవధిలోనే కోట్లాది రూపాయల బాణాసంచా వ్యాపారంలో జీరో బిజినెస్ తారాజువ్వలా నింగిని తాకుతున్నా ఆయా అధికారులు గమ్మునుండడం వెనక ఆంతర్యం ఏమిటి..? బాణాసంచా వ్యాపారాన్ని శాసిస్తూ.. జీరో బిజినెస్‌కి ఆజ్యం పోస్తున్న రెడ్డి దీపావళి పండుగ సీజన్‌తో పాటు (లైసెన్స్.. రెన్యువల్.. స్టాక్ పరిమితి.. జీఎస్టీ అవకతవకలపై ) ఏడాది వ్యాప్తంగా ఆయన చేస్తున్న వ్యాపార వ్యవహారాలను మరిన్ని వివరాలతో మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

## రాష్ట్రస్థాయి హ్యామర్ త్రో, పవర్ లిఫ్టింగ్ పోటీలకు నరసాపురం పాఠశాల విద్యార్థుల ఎంపిక

**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : రాష్ట్రస్థాయి హ్యామర్ త్రో పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బి వరుణ్ కుమార్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ, పిడి అమర్నాథ్ తెలిపారు ఈ నెల 28వ తేదీన అనంతపురం జూనియర్ కళాశాల లో జరిగిన జిల్లా స్థాయి హ్యామర్ త్రో అండర్ 17 బాలుర విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బి వరుణ్ కుమార్ నవంబర్ 3, 4వ తేదీలలో శ్రీకాకుళంలో జరగబోవు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థి ఈ నెల 21 నుండి 23తేది వరకు హిందూపురంలో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో కూడా పాల్గొన్నాడు. ఇదే పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి అభిరామ్ ఈ నెల 26వ తేదీన అశోక్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు, వీరిద్దరు రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక అవ్వాలని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలాజీ, పిడి అమర్నాథ్, కమిటీ చైర్మన్ రమేష్, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ అభినందించారు.



# మెకానికల్ విభాగంలో సదస్సు..




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురము ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం అద్వర్యంలో డైనామెచేస్ 2కె 24 అనే సదస్సు కు సోమవారం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. ఈ నేషనల్ టెక్నికల్ సింపోజియం వలన విద్యార్థులు వారి నాలెడ్జ్ ను పరీక్ష చేసుకోవచ్చునని తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు పరిశోధనలు మీద దృష్టి పెట్టాలని, విద్యార్థులు సాఫ్ట్ వేర్ ఉద్యోగాల కోసమే కాకుండా పరిశోధనలు చేసి అధ్భుతాలు సృష్టించి దేశ అభివృద్ధిలో తమ వంతు సాయం చేయాలని, ప్రస్తుతము మనకు ఎడ్యుకేషన్ 4.0 నడుస్తోందని తెలిపారు. విద్యార్థులు సాఫ్ట్ వేర్ ఉద్యోగాలే కాకుండా మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో అవకాశాలను ఉపయోగించుకోవాలని, ప్రతి విద్యార్థి హార్డ్ వర్క్ చేసి అనేక అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఇంజినీరింగ్ లో మెకానికల్ విబాగానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, వీటిలో స్మార్ట్ మెషిన్స్‌ను మరియు డిజిటైలైజేషణ్ ను ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదస్సు యొక్క సావనీరు ఉపకులపతి విడుదల చేశారు. కార్యక్రమంలో విచ్చేసిన కీ నోట్ స్పీకర్ డాక్టర్ సి. హరి వెంకటేశ్వర రావు (జాయింట్ డైరెక్టర్ అఫ్ డిఆర్‌డిఓ హైదరాబాద్) మాట్లాడుతూ.. విద్యార్థులు తమ నైపుణ్యతను ఈ సదస్సు లో మిగతా విద్యార్థులకు వివరించాలని తెలిపారు. సర్టిఫికెట్లు, కోర్సులను విద్యార్థులు చేయటం వలన ప్రాంగణ నియామకాలలో మరియు ఉపాధిలో అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, సీమన్స్ సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ ద్వారా మెకానికల్ విభాగంలో కోట్లు రూపాయలతో నూతన టెక్నాలజీ ల్యాబ్ లను ఏర్పరచి మెకానికల్ విభాగాన్ని టెక్నికల్ హబ్ గా తయారు చేశామని, ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ ముగింపు కార్యక్రమానికి రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య సోమవారం సాయంత్రం 5.00 గంటలకు హాజరై కార్యక్రమాన్ని ప్రారంబించారు. అనంతరం రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఇటువంటి సదస్సులు విద్యార్థులకు యొక్క జ్ఞానానికి పరీక్ష లాంటివని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధికి మెకానికల్ ఇంజినీరింగ్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఇంజినీర్ అన్ని విభాగాలలో బహుముఖ ప్రజ్ఞాపాటవాలను ప్రదర్శించాలని అప్పుడే పరిపూర్ణమైన ఇంజినీర్ గా పరిగణింప బడతాడని తెలిపారు, వీరంతా కలిసి తమవంతు భాద్యతగా సమాజానికి తోడ్పాటును అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ చేతులు మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి మాట్లాడుతూ ఈ సదస్సుకు వివిధ ప్రాంతాలనుంచి ఎక్కువ మంది విద్యార్థులు వచ్చారని, విద్యార్థులు ఇటువంటి సదస్సులు వలన వారి యొక్క విజ్ఞానాన్ని అందరికి పంచే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు కొత్త కొత్త ప్రాబ్లమ్స్ కు కొత్త కొత్త సొల్యుషన్స్ ను ఇచ్చే విధంగా తయారవ్వాలని తెలిపారు. డైనమిక్ అనే జాతీయ సదస్సులో ఎక్కువ మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకున్నారని, టెక్నికల్ క్విజ్, పేపర్ ప్రజెంటేషన్, పోష్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్టులు, మొదలగు పోటీలను నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్లు గా ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి, డాక్టర్ బి. ఓం ప్రకాష్ వ్యవహరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు, మెకానికల్ హెచ్‌ఓడి డాక్టర్ కళ్యాణి రాధా, మెకానికల్ విభాగం ఆచార్యులు, వైస్ ప్రిన్సిపాల్, హెచ్‌ఓడి లు, కోఆర్డినేటర్లు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు, భోధన, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## దౌడ్.. దౌడ్..అంటున్న

# ఆ నలుగురు నాయకులు

▸▸ మొదటి పేజీ తరువాయి

చౌరవ తీసుకోవడం జరిగింది. ఎమ్మెల్యే చౌరవ తోనే క్రిస్టియన్ ఆస్తుల కబ్జా వెలుగు చూసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా.. ఎమ్మెల్యే కందికుంటప్రత్యేక చౌరవ తీసుకొన్నారు. క్రిస్టియన్ ఆస్తులను పరిరక్షించాలన్న ఏకైక ఉద్దేశ్యంతో ఆస్తుల పూర్వపు చిట్టాను వెలికి తీయడం జరిగింది. ఓ నాయకుడు 2.5 సెంట్ల సంబందించి రిజిస్ట్రేషన్‌లో సాక్షి సంతకం చేశారంటూ.. దీనిపై కదిరి పోలీస్ స్టేషన్‌లో ఫోర్జరీ కేసు నమోదు చేయగా.. ఆయన దేశం వదిలివేసి పరుగులు పెట్టాడు.తీగ లాగితే మరో నాయకుడు ఏకంగా 1.5 ఎకరాల క్రిస్టియన్ ఆస్తికి సంబంధించి వెలుగు చూడగా..ఆ ఆస్తికి సంబందించి హిందూపురం రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ సైతం చెల్లించి నట్లు వెలుగు చూసింది. కదిరిలో వందల కోట్ల క్రిస్టియన్ ఆస్తులు స్వాహా అయినా కూడా వైసీపీ ప్రభుత్వం ఆ నాయకులకు రక్షణ కల్పించి మరింత ప్రోత్సహించిందని కదిరి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఊరి బాగుకోసం నిర్ణయాలు తీసుకోవడం.. ఆ నాయకులు ఆక్రమించుకొన్న ప్రభుత్వ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనేలా చర్యలు చేపట్టడంతో ఆ నాయకులు ఇక మన ఆటలు సాగవూ.. అంటూ దుకాణం సర్దేసి ఇతర రాష్ట్రాలకు చెక్కేశారు. క్రిస్టియన్ సోదరులు సైతం తన వాళ్లు అని.. వారి ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేగా తనపై ఎమ్మెల్యే ఇటీవలే పేర్కొనడం జరిగింది. కదిరిలో ఉంటే ఎక్కడ పోలీసులు అరెస్ట్ చేస్తారో నంటూ ఆ నాయకులు పరారీలో ఉన్నారు. ఇప్పటికే ఆ నాయకులపై ఇటీవలనే కదిరి పట్టణ సీఐ రెండు కేసులు నమోదు చేయడం అందరికీ తెలిసిన విషయంగా ఉంది.

ఎన్నికల పర్వం ముగియనగానే ఆ నాయకులు తమ పార్టీ ఓడిపోవడంతో నియోజకవర్గంలో కనుమరుగుయ్యారు. ప్రస్తుతం కదిరిలో వైసీపీకి నాయకుడు కరవయ్యారు. రాష్ట్రంలో వైసీపీ తుడిచి పెట్టుకుపోగా.. కదిరి నియోజకవర్గంలో సైతం పార్టీ తుడిచిపెట్టుకుపోయింది. వైసీపీ అధిష్టానం సైతం కదిరి నాయకుడిని నియమించలేని దుస్థితికి చేరుకొంది. క్రిస్టియన్ ఆస్తులను వారికే చెందేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకోవడంతో ఆ నాయకులు ఎటు పాలుపోలేని స్థితిలో ఉండగా.. నలుగురు నాయకులను నియోజకవర్గంలోని ప్రజలు వీరు దొరలా.. దొంగలా.. అంటూ బేరీజు వేసుకోవడం జరుగుతోంది. ఆస్తులకు సంబందించి ఎవరు ఏం మాట్లాడినా తమ బాగోతమే బయపడతుందని వారిలో ఆందోళన ఉన్నట్లు వారి అనుచరులు పేర్కొంటున్న విధానం కొనసాగుతోంది.

# సీజనల్ వ్యాధులపై అవగాహన
# మంగంపల్లి గ్రామంలో ఆరోగ్య వైద్య శిబిరం



శెట్టూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మంగళవారం మంగంపల్లి గ్రామం వైద్యాధికారి సోమేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగునీటి పైపులు లీకేజీ లేకుండా చూసుకోవాలని పంచాయితీ అధికారులు నిరంతరం పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మురుగునీరు నిలువ ఉండ కుండా ఎప్పటికప్పుడు అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. శానిటేషన్ సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. రానున్న రోజుల్లో నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలను అతిసారం బారిన పడకుండా చూడాలని గ్రామాలలో నీటి పైపులు లీకేజీలను లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నీటిని వేడి చేసి త్రాగాలని ప్రజలకు సూచించారు. ముఖ్యంగా త్రాగునీటి పథకాల ద్వారా సరఫరా అవుతున్న నీటిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. త్రాగునీటి పైపులు ఎక్కడ కూడా లీకేజ్ జరగకూడదని లీకేజ్ జరిగిన వాటిని ముందుగా గుర్తించి మరమ్మతు పనులు తొందరగా పూర్తి చేయాలని అన్నారు. సాయంకాలం పూట వేపాకు పొగను వేసుకోవాలని ప్రతి ఒక్కరు దోమతెరలను వాడాలని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలను పాటిస్తే సీజనల్ వ్యాధులను తగ్గించే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సరోజమ్మ, ఎంఎల్‌హెచ్‌పి నమ్రత, ఏఎన్‌ఎం ఉమా, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## క్యాట్ ఒలంపియాడ్ మొదటి రౌండ్ ఫలితాల్లో

# గుంతకల్లు శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : సెప్టెంబర్ నెలలో నిర్వహించిన క్యాట్ మొదటి లెవెల్ పరీక్ష ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల విజయదుంది మోగించారని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక గుంతకల్లు పట్టణంలో గల పి అండ్ టి కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచ్ 2 విజయోత్సవ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. క్యాట్ ఒలంపియాడ్ పరీక్షలు శ్రీ చైతన్య విద్యార్థులు 44 మందిలో మాథ్స్ విభాగంలో ఐదు మంది, ఫిజిక్స్ విభాగంలో 18 మంది, కెమిస్ట్రీలో 21 మంది అర్హత సాధించారు. ఈ అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీయడం కోసం ఇటువంటి పరీక్షలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ నాగభూషణ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగే ఇటువంటి పరీక్షలలో చురుగ్గా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ జాన్ విన్సెంట్, సి ఇంచార్జ్ హుస్సేన్, ప్రైమరీ ఇన్చార్జ్ హేమావతి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని గొందిపల్లి గ్రామానికి వెంకటేష్(35) అనే వ్యక్తి మంగళవారం పురుగుల మందు తాగి అత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తుల వివరాల మేరకు గ్రామానికి చెందిన వెంకటేష్ బోలోరా వాహనం నడుపుకుంటు జీవనం సాగిస్తుండే వారన్నారు. కాగా కొన్ని రోజులుగా అనారోగ్యం అర్థిక సమస్యలతో సతమతమవుతున్న అయన ఇంట్లో ఎవరులేని సమయంలో ఉదయం పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తిని స్థానికులు గుత్తి ప్రభుత్వ అసుపత్రికి తరిలించగా వైద్యులు పరిక్షించి మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ అసుపత్రికి తరలించగా చికిత్స పోందుతు మృతి చెందినట్లు తెలిపారు. మృతినికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు.

# బడి పిల్లలకు విధిగా
# స్క్రీనింగ్ నిర్వహించి నమోదు చేయాలి

## వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బడి పిల్లలకు విధిగా స్క్రీనింగ్ నిర్వహించి, వారి ఆరోగ్య స్థితిగతులను విద్యార్థి హెల్త్ కార్డుల నందు నమోదు చేయాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్య సిబ్బందిపై ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అధికారి, నియోజకవర్గ స్పెషల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ జి. నారాయణస్వామి సూచించారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నియోజకవర్గ స్పెషల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ జి. నారాయణస్వామి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను, వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులతో పాటు ఆరోగ్య సిబ్బందికి విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించే స్క్రీనింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యంలో భాగంగా ప్రతి శనివారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు కేంద్రంలో బడి పిల్లలకు స్క్రీనింగ్ నిర్వహించాలని తెలిపారు. ప్రతి గురు, శనివారాలలో మధ్యాహ్నం 2నుంచి 4 గంటల వరకు పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించి వారి ఆరోగ్య స్థితిగతులను విద్యార్థి హెల్త్ కార్డుల నందు నమోదు చేయాలని గుర్తు చేశారు. ప్రతిరోజు తప్పకుండా 30మందిని స్క్రీనింగ్ చేయాల్సిన బాధ్యత ఏఎన్‌ఎం, ఎంఎల్‌హెచ్‌పి లదే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు నాగ శంకర్, సుశీలమ్మ, ఏఎన్‌ఎం సుకన్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఫాదర్ ఫెర్రర్ ఆలయంలో

# ప్రత్యేక పూజలు

కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కుందుర్పి ఫాదర్ ఫెర్రర్ ఆలయంలో మంగళవారం నాడు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ అభివృద్ధికమిటీ చైర్మన్ వైబి ఓబయ్య తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక ఫాదర్ ఫెర్రర్ దేవాలయాన్ని ఆర్డిటి సంస్థ చైర్మన్ తిప్పేస్వామి, రీజినల్ డైరెక్టర్ సుబ్బారావులు మంగళవారం ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఫాదర్ ఫెర్రర్ ఆలయ కమిటీ ప్రెసిడెంట్ వైబి ఓబయ్య ఆధ్వర్యంలో అలయకమిటి సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి ఏరియా టీమ్ లీడర్ నారాయణస్వామి, సీవో రవికుమార్, ఆలయకమిటీ మెంబర్ నీరుగంటి శ్రీరాములు, కదరంపల్లి ఓబుళరాజు, అమరావతి చంద్రమౌళి, ఆలయపూజారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్కిల్ డెవలప్ మేనర్.. లీడర్షిప్ క్వాలిటీస్ పై సదస్సు..



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం స్కూల్ అఫ్ మేనేజ్ మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం స్కిల్ డెవలప్ మేనర్, లీడర్ షిప్ క్వాలిటీస్ అనే అంశంపై ఒక్క రోజు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి వక్తగా విచ్చేసిన కేంద్రీయ విశ్వవిద్యాలయం తమిళనాడు ఆచా ర్యులు ఎ. చంద్రమోహన్ మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో నైపు న్యాబివృద్ధి, నాయకత్వ లక్షణాలు ప్రాముఖ్యతను గురించి వివరనాత్మకం గా విద్యార్థులకు వివరించారు. (ప్రేరణ పూరితమైన అంశాలను తెలియజేయడం జరిగినది) డాక్టర్ టి.కిషోర్‌కుమార్ అసోసియేట్ ప్రొఫిసర్, గ్లోబల్ అకాడమి అఫ్ టెక్నాలజీ, బెంగలూరు వారు మాట్లాడు తూ ఇంటర్వ్యూలలో విజయం సాధించటానికి కావలసిన మెళుకువలను ఎ విధంగా ఇంటర్వ్యూలో ఎలా ఎదుర్కొనాలో మేనేజ్ మెంట్ విద్యార్థుల కు వివరించారు. అనంతరం ఆచార్య ఎ. చంద్రమోహన్ ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మేనేజ్ మెంట్ విభాగాధిపతి ఆచార్య టి. నారాయణ రెడ్డి, డాక్టర్ మహమ్మద్, డాక్టర్ బి.సి.లక్షన్న, డాక్టర్ విశ్వనాథ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి

▸▸ మొదటి పేజీ తరువాయి



ఇందులో భాగంగా... ఉచిత మెగా మెడికల్ క్యాంపును పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల కొరకు ఏర్పాటుచేయటం జరిగిందని తెలియజేశారు. పోలీసు విధులు చాలా కష్టంతో కూడుకున్నవని, వారి డ్యూటీ సమయాలు కూడా చాలా భిన్నంగా ఉంటాయని, ఆహారం కూడా సమయానికి తీసుకో లేని పరిస్థితులు ఉంటాయని, విధి నిర్వహణలో వారి ఆరోగ్య ప్రాధాన్యత కంటే ప్రజా భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని పేర్కొన్నారు. సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సకాలంలో వైద్య పరీక్షలు చేయించి, ఆరోగ్యపరమైన సమస్యలను ముందస్తుగా గుర్తించి తగిన చికిత్స తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు. నిత్యం ప్రజల సేవకే అంకితమైన పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఆరోగ్య మే మహాభాగ్యమన్నారు. అందరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, ఒత్తిడిని అధిగమించడానికి యోగ, ధ్యానం చేయాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసి వైద్య సేవలు అందించిన వైద్యులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, టి.వెంకటేశ్వర్లు, రవిబాబు, శ్రీనివాస్, రామకృష్ణుడు, మహబూబ్ బాషా, ఎస్బీ సి.ఐ ధరణీకిశోర్, పోలీసు డాక్టర్ వెంకటేష్ ప్రసాద్ మరియు జిల్లా సర్వజన ఆసుపత్రి, కిమ్స్ సవీర, యాపిల్ డెంటల్ ఆసుపత్రుల నుండీ డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ సౌజన్య , డాక్టర్ భవానీశంకర్, డాక్టర్ లావణ్య, డాక్టర్ రామ్ ... ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, మధు, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, మగ్బుల్ , రమేష్ నాయక్, ముస్తఫా, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీఈవో ప్రసాద్ బాబును మర్యాదపూర్వకంగా గెలిచిన వైయస్సార్ టీఏ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రసాద్ బాబుని మంగళవారం అనంతపురం జిల్లా వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ తరపున జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉపాధ్యాయుల సమస్యలపై సత్వరమే స్పందించాలని డిఈఓ ని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోవిందరెడ్డి, జీవి రమణప్ప, జిల్లా నాయకులు గోపాల్, హెచ్ రామకృష్ణ, సిద్ధ ప్రసాద్, సుభాన్, కృష్ణా నాయక్, వెంకట్ రెడ్డి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సును ప్రారంభించిన ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు..




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురము ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్సు, ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేషనల్ లెవల్ టెక్నికల్ సింపోయిజం పిక్సెల్ 2కె 24 జాతీయ సదస్సును సోమవారం ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉపకులపతి మాట్లాడుతూ.. ఇటువంటి సింపోయిజంలను నిర్వహించడం వలన విద్యార్థులు తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొనే అవకాశం ఉందని తెలిపారు. అంతే కాకుండా కొత్త టెక్నాలజీ అంది పుచ్చుకొని మరింత ముందుకు వెళ్ళాలని తెలిపారు. విద్యార్థులు కొత్త కొత్త ఆలోచనలు వారి తోటి విద్యార్థులతో పంచుకొని వాటిని ప్రోడక్ట్ రూపంలో తేవడానికి కృషి చెయ్యాలని సూచించారు. విద్యార్థులు కళాశాల అభివృద్ధికి కొత్త కొత్త మోడల్స్ ని అబివృద్ధి చెయ్యాలని తెలిపారు. కంప్యూటర్ సైన్సు విద్యార్థులు ఇతర విభాగాల విద్యార్థులకు రోల్ మోడల్ ఉండాలని సూచించారు.కార్యక్రమానికి గెస్ట్ ఆఫ్ హానర్‌గా విచ్చేసిన రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ.. ముఖ్యంగా ప్రతి సంవత్సరము ఈ పిక్సెల్ -2K24 నిర్వంహించడం అభినందనీయం అని తెలిపారు . విద్యార్థులు బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్ , ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ ఫై దృష్టి సారించాలని తెలిపారు . ఇంజినీరింగ్ విద్యను అభ్యసించి బయటకు వస్తున్నా విద్యార్థులు 40 శాతం మాత్రమే ఉపాధి అవకాశాలు చేజిక్కించు కుంటున్నారని, పరిపూర్ణత గల విద్యార్థిగా తయారు చేయాల్సిన భాద్యత అధ్యాపకులదేనని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం ఉపాధి అవకాశాలపై దృష్టి సారించ కుండ నలుగురికి ఉపాధి కల్పించే పరిశ్రమలను నెలకొల్పే దిశగా ఇంజినీరింగ్ విద్యార్థులు అడుగులువేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎ.పి. శివ కుమార్, డాక్టర్ కే.ఎఫ్. భారతి కోఆర్డినేటర్లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో క్విజ్, పేపర్ ప్రెసెంటేషన్, ఫోటోగ్రఫీ, స్టాల్స్, వంటివి నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఆచార్య ఎస్. వసుంధర, హెచ్ఓడి కొఆర్డినేటర్ డాక్టర్ కె ఎఫ్ భారతి, సిఎస్ఈ విభాగం ఆచార్యులు, కళాశాల హెచ్ఓడి లు, కోఆర్డినేటర్లు, భోధన, భోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## దొంగ, దొంగ దో"భూ"చులాట!!




▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం నుండి జీతం తీసుకుంటూ చేయాల్సిన ఆ విధులు మాత్రం చేయడం లేదట. ఎక్కడ పని చేస్తే అక్కడ అనధికారిక వెంచర్లను ప్రోత్సహిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నాడట.. ఇక్కడి నుండి పక్కకి ఆనుకొని వెళ్లిన ఓ పంచాయతీ కార్యదర్శి. ఈ కార్యదర్శి పై వస్తున్న అవినీతి ఆరోపణలు చాలానే ఉన్నాయి.

### ఒక్క వడియంపేటలోనే రూ.కోటికి పైగా వెనకేసిన ఆ కార్యదర్శి

అనంతపురం నగర కేంద్రానికి అతి సమీపంలోని వడియం పేటలో పంచాయతీ కార్యదర్శిగా పని చేసి పక్కనే పోస్టింగ్ తెచ్చుకున్న ఆ అధికారి. ఇక్కడి నుండి వెళ్లిపోయినా ఎప్పుడు ఇక్కడే ఉంటున్నాడని తెలిసింది. అయితే ఏ ఒక్క అనధికారిక వెంచర్లపై చర్యలు తీసుకోకుండా ఆ భూ యాజమానులతో లోపాయికారి ఒప్పందం చేసుకుంటూ బాగానే వెనకేసుకున్నాడని తెలిసింది. మచ్చుకు కొన్ని ఉదాహరణ తీసుకుంటే వడియం పేట పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 275, 279 లో దాదాపు 2.43ఎకరాలు. 279(2)లో 4.40ఎకరాలు మరోచోట అనధికారిక వెంచర్ ఏర్పాటయింది. పంచాయతీ కార్యాలయం నుండి తీసుకోవాల్సిన చిన్నపాటి చర్యలు కూడా తీసుకోకుండా ప్రభుత్వానికి రూ.కోట్లలో నష్టం



చేకూర్చారనీ అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందడంతో 'మేజర్ న్యూస్' ఓ కథనాన్ని ప్రచురించింది. పంచాయతీ కార్యదర్శిగా వచ్చే అధికారికీ ఇబ్బంది పెట్టేలా పాత కార్యదర్శి వ్యవహార శైలి తయారైందనీ తెలియడంతో 'మేజర్ న్యూస్' ఇదే విషయాన్ని ఆ కార్యదర్శిని అడిగింది. అంతే ఏం మాట్లాడుతున్నారో ఏమో తెలియదు కానీ ఉన్నపళంగా ఆ అనధికారిక వెంచర్లకు పంచాయతీ తరపున నోటీసులు అందజేశా రు. "నేటి దినపత్రిక సూర్య"లో ఈ అనధికారిక వెంచర్ కు సంబంధించి ఓ రెండు కథనాలను ప్రచురించింది. "వేసేయ్ అమ్మేయ్" అంటూ ఒక కథనాన్ని 17 అక్టోబర్, స్పష్టంగా అందులో సమాచారం నిక్షిప్తం చేసాము. ఇదే కథనంపై అహుడా అధికారులు స్పందించడంతో "చర్యలకు రంగం సిద్ధం" అంటూ మరో కథనాన్ని ప్రచురించాము.

### తాజా కార్యదర్శి నోటీసుతో అనధికారిక వెంచర్ దారుల్లో వణుకు

'నేటి దినపత్రిక సూర్య'లో రెండు కథనాలు వరుసగా ప్రచురితం కావడంతో తాజా కార్యదర్శి అనధికారిక వెంచర్ దారులకు నోటీసులు జారీ చేసి సరికొత్త వణుకు పుట్టించింది. వాస్తవానికి కథనాలపై అహుడా అధికారులు స్పందించగానే స్థానిక తాజా పంచాయతీ కార్యదర్శి సైతం ఈ కథనాలపై స్పందించి తక్షణం ఆ వెంచర్లకు అదే అనధికారిక వెంచర్లకు హెచ్చరిక నోటీసులు జారీ చేశారు. తక్షణం పంచాయతీ అనుమతి తీసుకోవాలని అట్లు అనుమతి తీసుకోని పక్షంలో చర్యలకు పూనుకుంటామని స్పష్టంగా అందులో తెలియజేశారు. అయితే నోటీసు జారీ చేసి కొన్ని రోజులు గడిచిపో తున్నా ఆ అనధికారిక వెంచర్లో ఏర్పాటైన ప్లాట్ల రాళ్లు తొలగించకుండా ఉండడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే విషయాన్ని 'నేటి దినపత్రిక సూర్య' అహుడా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఎలాంటి వెంచరైనా అనుమతి తప్పనిసరి అని, అలాంటి వెంచర్లో ప్లాట్లు కొనడం అమ్మడం నేరమని, అట్లు ఎవరైనా ప్లాట్లు అమ్మినా, కొనినా తప్పకుండా చర్యలు ఉంటాయని హెచ్చరిం చారు. చర్యలో భాగంగానే అక్కడ అహుడా తరపున ఒక హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసి అనధికారికంగా ఆ స్థలంలో ఏమి ఏర్పాటు చేసినా తొలగిస్తామని సూచనప్రాయంగానే అహుడా అధికారులు హెచ్చరిస్తున్నారు. మరి ఆ మాజీ పంచాయతీ కార్యదర్శి ఎందుకు అనధికారిక వెంచర్లపై చర్యలు తీసుకోలేదు, ఆయన ఎక్కడెక్కడ పని చేశాడు ఎక్కడెక్కడ ఇలాంటి అనధికారిక వెంచర్లను ప్రోత్సహించాడు.. ప్రభుత్వానికి ప్రతి ఏటా సమర్పించాల్సిన యాన్యువల్ రిపోర్ట్‌లో పొందుపరుస్తున్న ఆస్తులు ఎంత..?సంపాదించిన ఆస్తులు ఎంత అన్నది స్పష్టంగా ఆ పంచాయతీ కార్యదర్శి చేసిన అవినీతిని' మేజర్ న్యూస్' మరో కథనంలో వివరించే ప్రయత్నం చేస్తుంది.






# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక కౌంటర్..

## – ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు చొరవ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆసుపత్రి సూపర్ఇం టెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు నేతత్వంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. ప్రతి మంగళ శు క్రవారాలలో ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసి 15000 ప్రభుత్వం ద్వారా అందించే పెన్షన్కు సంబంధించిన లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వికలత్వం కలిగిన వారు సదరం సర్టిఫికెట్ లో 85% పైబడి ఉన్నవారు మాత్రమే అర్హులని తెలిపారు. తప్పనిసరిగా సంబంధిత పూర్తి ఆధారాలతో ఈ క్యాంపులకు హాజరుకావాలని ఆయన తెలియజేశారు.

## సూర్య కథనానికి స్పందన

# నగరంలో మహిళా ఉద్యోగిని అదృశ్యంపై పోలీసుల విచారణ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో మహిళా ఉద్యోగిని అదృశ్యంపై సూర్య దినపత్రిక మంగళవారం కథనాన్ని ప్రచురించింది. దీంతో అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం మంగళవారం ఉదయం సంఘటనకు సంబంధించి ఆరా తీశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను మొత్తం అంశానికి సంబంధించి సమగ్ర విచారణ చేపట్టారు. మహిళా ఉద్యోగిని రామాంజి నమ్మ మిస్సింగ్ కేసును నమోదు చేశారు. ఈ అంశానికి సంబంధించి ప్రత్యేక క్రైమ్ బృందాన్ని ఏర్పాటు చేసి ఆమె ఇంటి నుంచి ఈ నెల 17వ తేదీ ఆమె విధులకు హాజరైన సంగతి మొదలుకొని ఇంటికి చేరిన తర్వాత జరిగిన మొత్తం అంశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి అన్ని కోణాలలో విచారణను మొదలుపెట్టారు. మహిళా ఉద్యోగిని తన విధులకు హాజరు కాకుండా రోజులు గడుస్తున్న నేపథ్యంలో ఆమెకు సంబంధించిన కుటుంబ సభ్యులు సన్నిహితుల తో ఆమెకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. సెల్ఫోన్ ఆధారంగా విచారణను చేపట్టారు. అసలు ఆమె అదృశ్యం అయ్యిందా లేక మరే సంఘటన చోటు చేసుకుందా అనే కోణంలో విచారణ చేస్తున్నారు. మరో కొద్ది రోజులలో ఈ అంశానికి సంబంధించి పూర్తిస్థాయి వివరాలను వారు వెల్లడించనున్నారు.

# రామాలయం నిర్మాణానికి విరాళం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని కాలువ గడ్డ దగ్గర ఉన్న రామాలయ పునర్నిర్మాణం కోసం బుక్కపట్నం గ్రామానికి చెందిన క్రీస్తు శేషులు కందుకూరి నాగభూషణ కుమారుడైన ఎక్స్ ఆర్మీ మారుతీ ప్రసాద్ తన వంతు సహాయంగా గుడి నిర్మాణానికి 10116 రూపాయలు విరాళంగా చెల్లించారు రామాలయం ఆలయ నిర్మాణ సభ్యులు మారుతి ప్రసాద్ ను అభినందన తెలియజేశారు ఇలాగే మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి ధన రూపేనా సహాయాలు చేయాలని శ్రీ రామాలయం ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు

# మంత్రి నారాయణ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కదిరి మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్




కదిరి, మేజర్‌న్యూస్ : ఏపీ మెప్మా ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరంలో పీఎంసవనిధి పథకం కింద రుణాలు మంజూరు చేయడం, రికవరీలు చేసినందుకు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ అవార్డుకు కదిరి మున్సిపల్ కమీషనర్ కిరణ్‌కుమార్ ఎంపిక య్యారు. మంగళ వారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు రాష్ట్ర పురపా లక శాఖా మంత్రి నారాయణ చేతుల మీదుగా కమీషనర్ అవార్డు అందుకోవడం జరిగింది. కదిరి మున్సిపల్ కమిషనర్‌గా కిరణ్‌కుమార్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అభివృద్ధి నిరంతరం శ్రమిస్తున్నారు. అలాగే పైపథకం కింద లబ్ధిదారులకు మొదటి సారి రూ. 10వేలు రుణం, మంజూరు చేయడం, నిర్ణీత గడువులోగా చెల్లిస్తే రూ. 20వేలు , మూడోసారి క్రమం తప్పక చెల్లిస్తే రూ. 50వేలు ఇలా.. లబ్ధిదారులకు అవగాహన కల్పించి వారి సంక్షేమానికి కమిషనర్ కిరణ్‌కుమార్ ఎనలేని కృషి చేయడం జరిగింది. కమిషనర్ కృషి, నిర్ణయాలు, పట్టణ అభివృద్ధికి చేస్తున్న కృషి గుర్తించి, మంత్రి నారాయణ చేతుల మీదుగా కమిషనర్ అవార్డును అందుకోవడం జరిగింది. అవార్డును అందుకొన్న మున్సిపల్ కమిషనర్‌ను మున్సిపల్ అధికారులు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు.

# సైబర్ క్రైమ్‌పై అవగాహన.. డాగ్ స్క్వాడ్ సాహస ప్రదర్శన

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు పౌరులు పెద్ద సంఖ్యలో హాజరై జిల్లా ఎస్పీ వి రత్న ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీసుల శ్రమ, సమాజ సేవ గురించి జిల్లా ఎస్పీ పౌరులకు తెలియజేయడం జరిగింది. వీఐపీల భద్రతలో పోలీసుల త్యాగాలు : ప్రాణం పణంగా చేసే కృషి : పోలీసుల ప్రతిరోజు భద్రతా కర్తవ్యాల్లో ఎదురయ్యే ప్రమాదాలను తారసపడు తూ, వారి ప్రాణాలు అర్పించిన విధానాన్ని ఓ నాటక ప్రదర్శన ద్వారా జిల్లా రిజర్వ్ పోలీస్ సిబ్బంది మహేష్ నేతృత్వంలో అత్యంత భావోద్వేగంగా ప్రదర్శించారు. ఈ ప్రదర్శన విద్యార్థులను భావోద్వే గానికి గురిచేసింది, వారి కళ్ళలో నీరు తెప్పించింది. డాగ్ స్క్వాడ్ ఆకట్టుకున్న ప్రదర్శనలు : కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ ప్రదర్శించిన హత్య, ఆత్మహత్య కేసుల్లో ఆనవాళ్లను పట్టించడంలో వారి నేర్పరితనాన్ని చూపించారు. విద్యార్థులు తారా, డైన అనే కుక్కలు ఐరన్ రింగ్ లో దూకుతూ చేసిన సాహస ప్రదర్శనకు ముగ్ధుల య్యారు. ఆయుధాల ప్రదర్శన – విద్యార్థులకు అవగాహన : ఓపెన్ హౌస్ లో భాగంగా వివిధ రకాల ఆయుధాలు ప్రదర్శనలో ఉంచబడి, వీటి వాడకం, వినియోగ విధానం గురించి జిల్లా ఎస్పీ వి.రత్న విద్యార్థులకు వివరించారు. ఆయుధాలు అన్నింటి ప్రత్యేకతలు , వాటి వినియోగం గురించి విద్యార్థులు మునకలేసి తెలుసుకున్నారు. మాబ్ ఆపరేషన్ – సొసైటీలో అల్లర్లను అణచడంలో పోలీసుల పాత్ర సమాజంలో అల్లర్లు చెలరేగిన సందర్భంలో పోలీస్ సిబ్బంది తీసుకునే



చర్యలను చూపించిన ఈ ప్రదర్శన, గుంపులను చెదరగొట్టడానికి టియర్ గ్యాస్, లాటి చార్జ్ వంటి పద్ధతులను వివరిస్తూ, నైతిక సాహసాన్ని అందించిందని చెప్పుకోవచ్చు. సైబర్ నేరాలు – అవగాహన కాన్ఫరెన్స్ హాల్లో సైబర్ క్రైమ్ సీఐ తిమ్మారెడ్డి సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు ఈ ప్రపంచంలో సైబర్ మోసాలను ఎలా గుర్తించాలో ప్రదర్శించారు. పోలీసుల విధి నిర్వహణలో వినియోగించే ఆయుధాలు ప్రదర్శనలో ఉంచిన ఆయుధాలలో ప్రధానంగా .22 రైఫిల్, ఏకే-47, 9 ఎం.ఎం గ్లాక్ పిస్టోల్, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, ఫైబర్ లాఠీలు, డ్రోన్ కెమెరాలు, బాంబ్ సూట్, డాగ్ స్క్వాడ్ బృందాలను చూపించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, పలువురు ఆర్ఐలు, సిఐలు, విద్యాసంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల మేరకు స్టాల్స్ ఏర్పాటు చేయాలి

## – టపాకుల విక్రయ కేంద్రాలలో తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలు పాటించాలి – జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఆదేశించిన మేరకు నిబంధనలను పాటించి తపాకాయల విక్రయ కేంద్రాల స్టాల్స్ ఏర్పాటు చేయాలని జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ప్రత్యేకంగా మీడియాతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రాంతాలలో రెవెన్యూ పోలీసు శాఖ అనుమతుల మేరకే స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా ప్రాంతాలలో బహిరంగ ప్రదేశాలలో మాత్రమే వాటిని ఏర్పాటు చేసేందుకు అనుమతి అందించడం జరిగిందని తెలిపారు. అగ్ని ప్రమాదాలు చోటు చేసుకునే సామాగ్రిని వినియోగిం చకుండా భద్రతా ప్రమాణాలతో కూడిన వాటిని మాత్రమే వినియోగించి స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. తప్పనిసరిగా అగ్నిమాపక సేఫ్టీ పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించిన అనుమతులు వాటికి సంబంధించిన కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఆయా ప్రాంతాలలో రెవెన్యూ అధికారుల అనుమతులు వారు సూచన



అందించిన మేరకే వాటిని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. దీపావళి పండుగను పురస్కరించుకొని వీటిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీపావళి పండుగలు అత్యంత జాగ్రత్తగా జరుపుకోవాలని కోరారు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# కందుకూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలం కందుకూరు, జంగాల పల్లి రైతు సేవా కేంద్రాల నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అవగాహన కల్పిం చారు. తొలుత ఆముదం, వరి పంటలలో ఆశించిన పురుగులు, తెగుళ్ల నివారణ కోసం తీసుకోవాల్సిన నివారణ చర్యలను వ్యవసాయాధికారులు వివరించారు. పశు వైద్యధికారి ఉష మాట్లాడుతూ గొర్రెలు, మేకలలో నట్టల నివారణకు మందులు వేయడం జరుగుతుందని, తప్పకుండా రైతులు తమ గొర్రెలకు వేయించాలని, దీర్ఘకాలిక గడ్డిమేత పెంపకం గురించి రైతులకు వివరించారు. ఉద్యాన శాఖ విస్తరణాధికారి రామాంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న సబ్సిడీ పరికరాల గురించి వివరించారు. మైక్రో ఇరిగేషన్ అధికారి హరిత మాట్లాడు తూ డ్రిప్పు , స్ప్రింక్లర్స్ సబ్సిడీ పై వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి బి.మురళీకృష్ణ మాట్లాడుతూ ఖరీఫ్ ,రబీ వేరుశనగ, కంది పంటలకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడి గురించి వివరించారు. రైతులకు కావాల్సిన ట్రాక్టర్, పనిమూట్ల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం అధికారిణి అపర్ణ, పద్మావతి,వెటర్నరీఅసిస్టెంట్ మాధవ, గ్రామ సర్పంచ్ ప్రశాంత్ కుమార్, ఎంపీటీసీ పెద్దన్న ఉపసర్పంచ్ కేపీ ఓబులేసు రైతు సోదరులు, టిడిపి నాయకులు పూల ఓబిరెడ్డి,ఎం బాలకృష్ణ,పి నరసింహ రెడ్డి, ఎస్ నారాయణస్వామి, ఆర్.బాలాజీ,ఆర్.మురళీకృష్ణ, మల్లికార్జున, రైతులు పాల్గొన్నారు.

# 'సూర్య' కథనానికి స్పందన

## –తండాలో పర్యటించిన అధికారులు

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని బాలేపల్లి తాండా లో ఉన్న సమస్యలు పై నేటి దినపత్రిక సూర్యలో కథనం ప్రచురితం అయంది. కథనానికి మండల స్థాయి అధికారులు స్పందించారు. మంగళవారం ఎంపీడీఓ రఘునాథ గుప్తా ఆదేశాలు మేరకు తండాలో ఈవో ఆర్డీ శకుంతల, కార్యదర్శి నరసిం హులు, పంచాయతీ లో గల గ్రామల్లో పర్యటించి నీటి పైపు మరమ్మత్తులు కై అంచనా వ్యయం, రోడ్డుకు ఇరువైపుల పేరులు పోయిన అపరిశుభ్రత కై చర్యలు చేపట్టారు. ఇంటింటా పర్యటిస్తూ, పరిశు భ్రత పట్ల అవగాహన కల్పిం చారు. వైద్యాధికారి కల్పనా రెడ్డి ఆదేశాలు మేరకు వైద్య శిబిరం నిర్వహించారు.సమస్య పరిష్కారం కొరకు కృషి చేసిన నేటి దినపత్రిక సూర్య కు తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు.



# అన్ని దానాల్లో రక్తదానమే గొప్పది : పరిటాల శ్రీరామ్

**-పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా.. రామగిరిలో రక్తదాన శిబిరం..**
**-ముఖ్య అతిథిగా పాల్గొన్న పరిటాల శ్రీరామ్**



**రామగిరి మేజర్ న్యూస్:** అన్ని దానాలు కంటే రక్తదానం చాలా గొప్పదని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం రామగిరి పోలీసుల ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు, సీఐ శ్రీధర్, రామగిరి ఎస్.ఐ.సుధాకర్ యాదవ్ ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. రక్తదాన శిబిరాన్ని పరిటాల శ్రీరామ్, డిఎస్పి శ్రీనివాసులు ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడంతోపాటు, అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.శ్రీధర్, ఎస్.ఐ. సుధాకర్ యాదవ్‌తో పాటు మండల వ్యాప్తంగా ఉన్న యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా మండల వ్యాప్తంగా రక్తదాన శిబిరంపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. పోలీసులు విధి నిర్వహణలో ఎన్నో సేవలు అందిస్తుంటారని... ఇలా వారు సామాజిక కార్యక్రమాల్లో కూడా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకుడు ఎల్ నారాయణ చౌదరి, మాజీ ఎంపీపీ పరందామయాదవ్ , మండల కన్వీనర్ సుధాకర్, టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు, రాప్తాడు బీసీ సెల్ అధ్యక్షుడు చిత్తరంజన్, పోలేపల్లి ప్రభాకర్, గుర్రం శ్రీనివాసులు ,విశ్వనాధ, పూజారి శేషంపల్లి, అశోక్, అక్కులప్ప ,రామగిరి డీలర్ నరసయ్య తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోండి

**- చేనేత జౌళి శాఖ ఏడి రామకృష్ణ,**
**డిప్యూటీ డైరెక్టర్ రీజనల్ ఆఫీసర్ రాజారావు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని చేనేత జౌళి శాఖ ఏడి రామకృష్ణ, డిప్యూటీ డైరెక్టర్ రీజనల్ ఆఫీసర్ రాజారావు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కేతిరెడ్డి కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేనేత కార్మికులకు చేనేత జౌళి శాఖ ద్వారా అమలు అయ్యే వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ చేనేత కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అదేవిధంగా నూతన చేనేత సహకార సంఘాల ఏర్పాటు వలన సభ్యులకు చేనేత ముడి సరుకు పై ఐదు శాతం జీఎస్టీ రాయితీ ఉంటుందని, త్రిఫ్ట పండు, నోరు యూనిట్లు ఉచిత విద్యుత్తు, ఆర్ ఎం ఎస్ ఎస్ పథకం ద్వారా 15 శాతము యార్న్ సబ్సిడీ, తదితర ప్రయోజనాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. చేనేత కార్మికులకు ముద్రా రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని, ముద్రా రుణాలపై 20 శాతం సబ్సిడీ కూడా ఉంటుందని తెలియజేశారు. ఆర్ ఎం ఎస్ ఎస్ ద్వారా చేనేత సహకార సంఘాలకే కాకుండా వ్యక్తిగత చేనేత కార్మికులకు చేనేత వ్యవస్థాపకులకు చేనేత ప్రొడ్యూసర్ కంపెనీలకు చేనేత స్వయం సహాయక సంఘాలకు కూడా 15 శాతము అందించబడునని తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లాలో సోమందేపల్లి ధర్మవరం ప్రాంతాలలో చేనేత క్లస్టర్లు ఏర్పాటు చేసి, చేనేత కార్మికులకు జాకార్డులు, లిఫ్టింగ్ యంత్రాలు, తదితర పరికరాలను 90 శాతంతో అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం జిల్లాలోని 50 సంవత్సరాలు వయసు పైబడిన 12,712మంది చేనేత కార్మికులకు నెలకు 4000రూపాయలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల పెన్షన్ రూపంలో అందించడం జరుగుతుందని తెలిపారు. కావున ఇటువంటి పథకాలను చేనేత కార్మికులు అందరూ కూడా తప్పనిసరిగా దరఖాస్తు చేసుకొని సుఖవంతమైన జీవనం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం ఓంకార ఆధ్వర్యంలో జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివో రమణారెడ్డి, ఏడిఈఓ లు సీనా నాయక్, రాజేశ్వరి, చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ.30కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**- మంత్రి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాలకు 30 కోట్ల రూపాయలను వెచ్చించి పనులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. మంగళవారం సోమందేపల్లి మండలం చాకర్లపల్లి గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్లు నిర్మాణాలను పరిశీలించి, అదేవిధంగా సోమందేపల్లి పట్టణ కేంద్రంలో ఎన్టీఆర్ సర్కిల్ నుండి కొత్తపల్లి క్రాస్ వరకు ఉన్న డివైడర్ ను పరిశీలించారు. ఎక్కువ వెడల్పుతో డివైడర్ ఉండటంతో స్థానికులు డివైడర్ వల్ల ఎదుర్కొంటున్న సమస్యలు విన్నపించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ తెలియజేస్తూ అతి తొందరలోనే డివైడర్లను వెడల్పు తగ్గించి సుందరీకరణ చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోని కేజీవీబీ టైప్ 4 పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికై గత నెల క్రితం 31 లక్షల రూపాయల నిధులతో భూమి పూజ చేయగా వెంటనే పనులు ప్రారంభించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని పరిశీలించ తొందరగా కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో అభివృద్ధికి నోచుకోలేదని, వైసీపీ నాయకులు దోచుకోవడం దాచుకోవడానికే సరిపోయిందని అన్నారు. రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ధర్మవరం విద్యార్థులు ఎంపిక



**ధర్మవరం మేజర్ న్యూస్:** అనంతపురంలో మూడు రోజుల క్రితం స్కూలేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలకు ధర్మవరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎం పికైనట్టు పాఠశాల హెచ్ఎం శైలజ, పీడీ నాగేంద్రలు పేర్కొన్నారు.ఇందులో అశోకుమార్ నంద్యాలలో 8,9 తేదీలలో జరిగే అండర్-14 టేబుల్ టెన్నీస్ పోటీలకు, మధుసూదన్ 2,3 తేదీలలో జరిగేఅండర్-17 విభాగంలో పోటీల్లో, నెల్లూరు జిల్లా ఆత్మకూరులో అండర్ -17 విభాగంలో 7,8 తేదీలలో సాయికుమార్ నెట్బాల్ పోటీలో, గుంటూరుజిల్లా నరసరావుపేటలో అండర్-14 విభాగంలో 1.2తేదీలలో బాస్కెట్బాల్ పోటీలలో శశిధర్ పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థులను హెచ్ఎంతోపాటు పీడీనాగేంద్ర, హిందీపపండిట్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు హేమలత, శ్రీనివాసులు, రామకృష్ణారెడ్డి, ప్రసాద్ బాబు, లలితమ్మలు అభినందిం చారు.

## మండల స్థాయి నైపుణ్యం సర్వే శిక్షణ



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి నైపుణ్యం సర్వే శిక్షణ -2024 కార్యక్రమం మంగళవారం నిర్వ హించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న నైపుణ్యం గణనకు ప్రతి ఒక్కరూ సహకరిం చాలని ఎంపీడీవో రామ్ కుమార్ కోరారు. ఈ సర్వే ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి గోవిందప్ప, స్కిల్ హబ్ కోఆర్డినేటర్, శివ ప్రసాద్, రిసోర్స్ పర్సన్స్, ఈ నైపుణ్య గణన సర్వేకు కేటాయించిన సచివాలయ సిబ్బంది 119 మంది శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ కార్యకర్తకు నివాళులర్పించిన మంత్రి సవితమ్మ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం లోని శిరగవాండ్లపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త వడ్డీ వెంకట రామప్ప గుండె పోటుతో మృతి చెందారు. మంగళ వారం వారి ఇంటికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు, తెలుగుదేశం పార్టీ జెండా కప్పి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబం సభ్యులను ఓదారుస్తూ అ ధైర్య పడకండి పార్టీ మేము అండగా ఉంటామని మీకు ఏ కష్టం వచ్చినా అన్ని విధాలుగా ఆదుకుంటామని అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం నుమంత్రి సవితమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, రాజా రెడ్డి, నిడిమామిడి, బిజెపి నాయకులు బొట్టు శ్రీనివాసులు, లక్ష్మీ నారాయణ, పచ్చ అశోక్, నరేంద్రతో పాటు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ వివాహానికి హాజరైన మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :**పెనుకొండ నియోజకవర్గంలోని గోరంట్ల ఎంఎస్ కళ్యాణ మండపంలో గోరంట్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నూర్ మహమ్మద్ మేనల్లుడు గోరంట్ల పట్టణం 4వ వార్డు కి చెందిన వాలంటీర్ మైనుద్దీన్ వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ ఆశీర్వదించారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోజ నాగే నాయక్, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, సమర సింహా రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, మునీర్‌తో పాటు గోరంట్ల మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం రమాదేవికి పదవీ విరమణ వీడ్కోలు

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్**



: హిందూపురంలో పట్టణంలో దుర్గాబాయి దేశ్ ముఖ్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కె రమాదేవి పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమంను సర్కిల్లో గల కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు ఆధ్వర్యంలో ఘనంగా దుశ్శాలువా పూలమాలతో సన్మానం చేశారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ సమాజంలో జరిగే మంచి ఏదైతే మనకు కనిపిస్తుందో ఆ మంచి నేర్పేది ఆ మనిషికి పునాది గురువు అనాదిగా వస్తున్న ఆచార వ్యవహారాలను మన సాంస్కృతిక సాంప్రదాయాలను మనం నర నరాల్లోనూ యుద్ధం చేసే ఒకే ఒక్క ఆయుధం గురువు, అంటూ గురువుల గొప్పతనాన్ని కొనయాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎన్. సమీవుల్లా, ప్రధాన కార్యదర్శి గంగాధర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి గోబ్రే నాయక్, ఎస్టియు నాయకులు రాము, వసీం అహ్మద్, భీమప్ప, మహిళా కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్‌కు అభినందనలు తెలిపిన డాక్టర్ మదన్‌కుమార్



కదిరి, మేజర్‌న్యూస్ : కదిరి మున్సిపల్‌కు ఏపీ మెప్మా ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి సవనిధి ద్వారా రుణాలు మంజూరుచేయడం, ఆపై రికవరీ చేయడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో కదిరి మున్సిపాల్టీలో నిధులు ఇవ్వడం, రికవరీ చేయడానికి గాను మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కలాక్షేత్రంలో రాష్ట్ర పురపాలక మంత్రి నారాయణ చేతుల మీదుగా అవార్డును కమిషనర్ కిరణ్‌కుమార్ అందుకొన్నారు. దీనితో కదిరి పట్టణానికి చెందిన రుషిత చిన్న పిల్లల ఆస్పత్రి వైద్య నిపుణులు మదన్‌కుమార్ అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో కదిరి మున్సిపాల్టీని అవార్డు రావడానికి కృషి చేసిన కమిషనర్ కిరణ్‌కుమార్‌కు కదిరి పట్టణ ప్రజల తరపున అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజులలో కదిరి మున్సిపాల్టీ అభివృద్ధికి కమిషనర్ కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు కొనియాడారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం



పరిగి మేజర్ న్యూస్ : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పరిగి మండలం లోని ఊటకూరు, ఎర్రగుంట గ్రామాల్లో నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి అనం తపురం జిల్లా వనరుల కేంద్రం పుట్టపర్తి వ్యవసాయ సంచాలకులు ఏడిఏ సన్నావుల్లా వ్యవసాయ మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారులు పాల్గొనడం జరిగినది. వ్యవసాయ జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులుఏ డి ఏ సన్నావుల్లా మాట్లాడుతూ వరిలో కాలిబాటలు తీసుకోవడం వల్ల సుడిదోమ నివారించవచ్చని ఎకరాకు 20 కేజీల జింక్ సల్ఫేట్ వాడడం వల్ల జింకు లోపం నివారించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాల రైతులు లలిత, పావని వ్యవసాయ విస్తరణ అధికారి,రైతు సేవా కేంద్రం సిబ్బంది మంజుల అనసూయ , రైతులు పాల్గొన్నారు.

## నైపుణ్య గణనపై అవగాహన సదస్సు



నంబులపూలుకుంట , మేజర్ న్యూస్ : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నైపుణ్య గణన పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో అంజనప్ప తెలిపారు. మండలం లోని సచివాలయ సిబ్బందికి నైపుణ్య గణన (స్కిల్ ఏనుమరేషన్) పై శిక్షణా కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. మండలం లోని అందరు అనగా 15 సం లనుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారి నైపుణ్య వివరాలు ఈ గణన ద్వారా సేకరిం చాలన్నారు. దీని ఆధారంగా నైపుణ్య శిక్షణా కార్యక్రమం నిర్వహించి ఉపాధి కల్పించాలని ప్రభుత్వ ఉద్దేశము శిక్షణలో ఈవోఆర్డి మాధవరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొడిగేనహళ్లి గ్రామ పంచాయతీ అద్దె భవనాలు వేలం

పరిగి మేజర్ న్యూస్ : పరిగి మండలం కోడిగేనహళ్లి గ్రామ సచివాలయం ముందు ఉన్నా ఏడు రూములు కమర్షియల్ వ్యాపారులకు అద్దె ఇవ్వడానికి కోడిగినహళ్లి సర్పంచ్ సాకమ్మ పంచాయతీ కార్యదర్శి అరుణ ఆధ్వర్యంలో బుధవారం డిపాజిట్10000 చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని కోడిగేనహళ్లి పంచాయతీ ప్రజలకు ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్ణయించామని తెలిపారు

# ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటాం : ఆర్డీవో

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న, ప్రజలకు ఇబ్బందులు కలిగించిన తగు చర్యలు తీసుకుం టామని ఆర్డిఓ మహేష్ తెలిపారు. మండల పరిధిలోని మలక వేమల క్రాస్ సమీపంలో గల సర్వే నెంబర్ 354లో కొందరు అక్రమంగా రహదారి నిర్మించారం టూ స్థానికులు ఫిర్యాదు చేయడం జరిగింది. మంగళవారం ఆర్డీవో మహేష్ కలిసి పరిశీలించారు. 3 5 4 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని వీటి పై గ్రామ సభ జరిగే సమయానికి నివేదిక అందించాలని డిటి నారాయణ స్వామికి ఆదేశించారు. పొలాలకు వెళ్లడానికిల రహదారి నిర్మించుకు న్నామని అది ప్రభు త్వ భూమిని తమకు తెలియదని, ఒకవేళ ప్రభుత్వ భూమి అయినా ఆ స్థలాన్ని విడిచిపెడతామని సంబంధిత రైతు ఆర్డిఓకు తెలిపారు. అలాగే పొలాలకు వెళ్లడానికి రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ విషయమై సర్వే నిర్వహించి నివేదిక అందించాలని ఆర్డీవో సిబ్బందికి తెలిపారు. ప్రస్తుత ధరల ప్రకారం ఈ ప్రాంతంలో ఎకరా కోటి రూపాయల



వరకు వెళుతుందని పలువురు ఆడివ దృష్టికి తీసుకొచ్చా రు. విలువైన ప్రభుత్వ భూముల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ తెలిపారు. ప్రభుత్వ స్థలాలపై సమగ్ర సర్వే నిర్వహించి తమకు నివేదిక అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సుమలత, డీటీ నారాయణస్వామి, ఈ ఓ ఆర్ డి దివాకర్, ఆర్ ఐ పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తే తాటతీస్తాం -రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణ, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి హెచ్చరిక




**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని సోమలాపురం శివారులో ఓ వంక నుంచి మట్టిని తరలిస్తుండగా విజిలెన్స్ అధికారి రాజశేఖర్, పోలీసుల దాడులు అక్రమంగా తరలిస్తున్న మట్టి టిప్పర్లను పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా రాయదుర్గం గ్రామీణ సీఐ కె. వెంకటరమణ, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి మండలంలోని అక్రమార్కులకు హెచ్చరిక జారీలు చేశారు. మండలంలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇస్తారాజ్యంగా మట్టిని కొల్లగొడితే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని సీఐ కే. వెంకటరమణ హెచ్చరించారు. మైన్స్ అధికారులు టిప్పర్లను పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ దాడులలో మైన్స్ అధికారి శ్రీకాంత్, పోలీసులు హెడ్ కానిస్టేబుల్ గంగన్న, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : స్థానిక పురపాలక సంఘం నందు, సచివాలయ సిబ్బందితో మునిసిపల్ కమీషనర్ సంగం శ్రీనివాసులు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు స్కిల్ సెన్సస్ ట్రైనింగ్ నిర్వహించాలని కమీషనర్ అధ్యక్షతన ఎడ్యుకేషన్ సెక్రటరీ ద్వారాశ్రీకాంత్ ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. అదే విధంగా 21, 23, 25, 26, 30 వార్డులలో పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకోని క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ గురించి కమీషనర్ వివరించారు. ప్రతి వార్డులో ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త, మరియు ప్రమాదకర చెత్త ఏ విధంగా వేరు పరచాలో ప్రజలకు అవగాహన కల్పించవలసినదిగా కమీషనర్ సచివాలయ సిబ్బందిని, మెప్మా రిసోర్స్ పర్సన్లకు మరియు మునిసిపల్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమంలో సూచించారు.



## సెన్సెస్ సర్వేని సమర్థవంతంగా పూర్తి చేయాలి



తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని పంచా యతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందికి మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో సెన్సెస్ సర్వే పై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో రెడ్డప్ప మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్కిల్స్ సెన్సెస్ సర్వేనీ సమర్థవంతం గా పూర్తి చేయడంతో పాటు 18 సంవత్స రాల నుండి 59 సంవత్సరాల వరకు గల వారందరి నైపుణ్యాల గుర్తించా లన్నారు. అనంతరం పంచాయతీ కార్య దర్శులకు, సచివా లయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి రాజశేఖర్, మండలం లోని పంచా యతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నిర్మాణానికి సహకారం అందిస్తా



లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి పంచాయితీ కార్యాలయం పక్కన నూతనంగా నిర్మిస్తున్న ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ప్రెస్ క్లబ్ కమిటి సభ్యులకు దాతలు విరాళాలు అందజేసారు. జడ్పిటీసీ సభ్యుడు బాణాలు శ్రీనివాసరెడ్డి రూ.20 వేలు, కొండూరుకు చెందిన రియల్ఎస్టేట్ సతీష్ కుమార్ రూ. 15 వేలు, మాజీ సర్పంచ్ శ్రీరామప్ప రూ.3 వేలు చొప్పున అందజేసారు. అదేవిధంగా కంచిసముద్రం గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రూ.10వేలు నరసింహరెడ్డి, శ్రీరామిరెడ్డి, గోపాల్ ఒక్కోక్కరు రూ.5వేలు చొప్పున రూ.15 వేలు సహాయ సహకారాలు అందజేశారు.

## సచివాలయం సిబ్బందికి నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నవంబర్ నెల 3 నుండి జరుగు నైపుణ్య గణన 2024 కు గాను సచివాలయం సిబ్బందికి మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషద్ అభివృద్ధి అధికారి వి. సరస్వతి మరియు శిక్షణ పొందిన టి. ఓ.టిలచే శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని సచివాలయం సిబ్బంది, ట్రైనర్లు జయచంద్ర రెడ్డి, ప్రహ్లాద, కెంచరాయప్ప సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



# నిబంధనలకు విరుద్ధంగా టపాసులు విక్రయిస్తే చర్యలు

**– జిల్లా ఎస్పీ పి.జగదీష్ – క్రాకర్స్ అక్రమార్కులపై యల్లనూరు పోలీసులు ఉక్కుపాదం**

**– దాడులు...ఇద్దరి అరెస్టు... రూ. 7 లక్షల విలువ చేసే క్రాకర్స్ సీజ్**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా... నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా/విక్రయించినా అటువంటి వారి పై పేలుడు పదార్థాల చట్టం ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ పి.జగదీష్ హెచ్చరించారు. యల్లనూరు పోలీసులు క్రాకర్స్ అక్రమ నిల్వలపై దాడులు చేసి ఇద్దర్ని అరెస్టు చేశారన్నారు. రూ. 7 లక్షల విలువ చేసే క్రాకర్స్ కూడా సీజ్ చేశారన్నారు. లైసెన్స్ కల్గిన వారైనా సరే ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విక్రయించాలని విక్రయదారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. ప్రభుత్వ యంత్రాంగం సూచించిన బహిరంగ ప్రదేశాలలో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకుని నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక నిరోధక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆ పరిసరాల్లో ఏమి చేయాలో... ఏమి చేయకూడదో తగు సూచనలు చేస్తూ బోర్డులను ప్రదర్శనలో ఉంచాలన్నారు. చిన్న పిల్లలను బాణా సంచా దుకాణాల్లో విక్రయాలకుఉంచుకోరాదన్నారు. లైసెన్స్ లు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు. నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. బాణ సంచాను అనుమతి లేకుండా నిల్వ ఉంచినా విక్రయాలు జరిపినా తయారుచేసినా వాటిని వినియోగించినా అటువంటి వారి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా పిల్లలు పట్ల అప్రమత్తంగా ఉండాలి. పెద్దల పర్యవేక్షణలోనే పిల్లలు టపాసులు కాల్చాలి. ఇళ్లలోపల కాకుండా బయట ఖాళీ ప్రదేశాల్లో బాణసంచా కాల్చాలి. తారాజువ్వల్లాంటి టపాసులను గడ్డి వాములు, గుడిసెలు, పెట్రోలు బంకులు వద్ద కాల్చరాదు. విద్యుత్ తీగలు, చెట్లు కింద కాలిస్తే ప్రమాదం జరిగే వీలుంది. బాణసంచా కాల్చేటప్పుడు సింథటిక్ దుస్తులు కాకుండా తేలికైన కాటన్ దుస్తులు ధరించాలి. సరదా కోసం చేతులతో పట్టుకుని టపాసులు కాల్చరాదు. బాణసంచాను దీపాలు, లాంతర్లు దగ్గర ఉంచరాదు. వంట గది కిటికీలు మూసేయాలి. అగ్గిపెట్టె, లైటర్ల దగ్గర టపాసులు ఉంచరాదు. పొడగాటి అగరబత్తులు, కొవ్వొత్తుల ద్వారానే కాల్చాలి. రెండు బకెట్ల నీటిని సిద్ధంగా ఉంచుకోవాలి. సగం కాలిన, ఆరిపోయిన టపాసులను తిరిగి కాల్చే ప్రయత్నం చేయరాదన్నారు. ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా, అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ – 100/112 లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన..



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని చక్రాయపేట,సి.బండమీదపల్లి గ్రామాలలో రాష్ట్ర మలేరియా ఫైలేరియా అధికారి రామచంద్రుడు, జిల్లా మలేరియా సిబ్బంది, తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు తరిమెల వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గత సంవత్సరంలో వచ్చినటువంటి మలేరియా కేసుల చికిత్స మరియు దోమల నివారణకు వాడే మెలాథియన్ స్ప్రేయింగ్ జరిగిన గృహాలను వారు పరిశీలించారు.ప్రజలు దిన చర్యలకు వాడే నీటి నిలువ ఉంచిన నీటి తొట్లు,డ్రమ్ములలో దోమల లార్వాలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలకు సిబ్బందికి కొన్ని సూచనలు నిర్వహించారు. మలేరియా,డెంగ్యూ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది .నీరు నిల్వ ఉన్నచోట దోమ లార్వ పెరగకుండా పంచాయతీ సెక్రెటరీ సహకారంతో అబేట్ మందు పిచికారి చేయించాలని అన్నారు.మలేరియా జ్వరం వచ్చినపుడు ఆ గ్రామాలలో స్ప్రేయింగ్, ఫాగింగ్ జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికారి రామచంద్రుడు, జిల్లా మలేరియా సహాయక అధికారి సత్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, సిహెచ్ఓ గంగాధర్, సూపర్ వైజర్స్ అశ్వర్థ నారాయణ, నూర్ భాషా, శ్రీధర్ మూర్తి, హెల్త్ ప్రొవైడర్ అప్సర్ భాను, ఆరోగ్య కార్యకర్తలు హేమలత, రమణయ్య, ఆశా కార్యకర్తలు సుభాషిని, రమాదేవి పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

# చేనేత కార్మికులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం నందు జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు అవగాహన సదస్సు హిందూపురం పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి, తెలుగుదేశం, జనసేన నాయకులు హాజరయ్యారు. సత్య సాయి జిల్లా నూతన జిల్లా చేనేత జౌళి శాఖ అధికారిగా బి రామకృష్ణ, ప్రాంతీయ ఉప సంచాలకులు, చేనేత జౌళి శాఖ, తిరుపతి వారు మరియు జిల్లా నూతన చేనేత జౌళి శాఖ అధికారి చేనేత కార్మికులకు చేనేత జౌళి శాఖ ద్వారా అమలయ్యే వివిధ సంక్షేమ పథకాల పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. అవగాహనా కార్యక్రమంలో భాగం గా రాష్ట్ర ప్రభుత్వం వారు అమలు చేస్తున్న వివిధ పథకాల ను వివరిస్తూ, వాటిని చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలనీ, తద్వారా చేనేత కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయనీ సూచించారు. చేనేత కార్మికులను, నూతన చేనేత సహకార సంఘాల ఏర్పాటు చేసుకోవలసినదిగా కోరారు. నూతన చేనేత సహకార సంఘాల ఏర్పాటు వలన సభ్యులకు, చేనేత ముడిసరుకుపై 5% జి.ఎస్.టి రాయితీ, ప్రభుత్వం వారు అందించే త్రిఫ్ట్ ఫండ్, 100 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్ ఎం ఎస్ ఎస్ పథకం ద్వారా 15శాతం యార్న్ సబ్సిడీ, తదితర ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపారు.

చేనేత కార్మికులందరూ ముద్రా రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నా రు. చేనేత కార్మికులకు జాకార్డ్ లు , లిఫ్టింగ్ మిషన్లు, తదితర పరికరాలను 90% సబ్సిడీతో ద్వారా అందించడం జరుగుతుందని ప్రస్తుతం జిల్లాలోని 50 సంవత్సరాల వయసు పైబడిన చేనేత కార్మికులకు నెలకు రూ.4000లు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతి నెల పెన్షన్ అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 68వ రాష్ట్రస్థాయి చెస్ పోటీలు ప్రారంభం..

లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక జవ హార్ నవోదయ పాఠశాల నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల ఆటల పోటీలలో భాగంగా రాష్ట్రస్థాయి చెస్ పోటీలను పాఠశాల ప్రాంగణంలోని ఇండోర్ స్టేడియం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి 13 జిల్లాలకు చెందిన ప్రభుత్వ ప్రైవేటు జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈరోజు నిర్వహించిన పోటీలలో 160 మంది, 14 సంవత్సరాల వయసులోపు బాల బాలికలచెస్ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల విద్యార్థులు పాల్గొన్నారు. మంగళవారం గెలుపొందిన విద్యార్థులను రెండు భాగాలుగా విభజించి, నేడు జరిగే పోటీలలో పాల్గొన్న విద్యార్థులలో గెలుపొందిన వారిని జాతీయ స్థాయిలో పాల్గొనేటట్లు చేస్తారని, ఆంధ్రప్రదేశ్ సత్యసాయి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మొరార్జీ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల నవోదయ పాఠశాల ప్రిన్సిపాల్ నాగరాజ్, ఆర్గనైజర్ సురేష్ ,ఆర్గనైజర్ రామాంజి ఎంఈఓలు నాగరాజు నాయక్, కుళ్లాయప్ప, ఓరియంటల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గిరిధర్ పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ ఆయుర్వేద దినోత్సవం

**-ఆయుర్వేద వైద్యులు డా శీబా నగేష్ గుప్తా, డా శీబా సంగీత**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మెయిన్ బజార్ జడ్పీ గర్ల్స్ హై స్కూల్ ఆపోజిట్ వద్దగల విజయలక్ష్మి ఆయుర్వేద అండ్ ఫిజియోథెరపీ క్లినిక్ లో ఘనంగా 9వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం వేడుకలను ఆయుర్వేద డాక్టర్లు శీభా నగేష్ గుప్తా, శీబా సంగీత, శీబా సుస్మిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అర్చకులచే ధన్వంతరి చిత్రపటానికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆది వైద్యుడు, దేవ వైద్యుడు, ఆరోగ్య ప్రదాత అయిన భగవాన్ శ్రీ ధన్వంతరి పాల సముద్రం నుంచి ఉద్భవించడం జరిగిందని తెలిపారు. ఆయుర్వేద వైద్యాన్ని ప్రోత్సహించి గత తొమ్మిది సంవత్సరాలనుండి సంపూర్ణ ఆరోగ్యకరమైన రోగరహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలన్న, మంచి ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ధన్వంతరి జయంతిని, జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలుగా జరుపుకోవడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమం ఆయుర్వేద సలహాదారులైన శీబా రామ లింగయ్య చేతుల మీదుగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ధన్వంతరి అనుగ్రహం లభిస్తే దీర్ఘ రోగాలు అసాధ్యకరమైన రోగాలను కూడా అధికమించి పరిపూర్ణ ఆరోగ్య వంతులు అవుతారని తెలిపారు. దీర్ఘాయుష్షుగా ప్రతి వ్యక్తి జీవించడానికి ఆయుర్వేద వైద్యము మాత్రమే కలదని తెలిపారు. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం శ్రీ సత్యసాయి జిల్లాలోని ధర్మవరంలో త్వరలో ఆయుర్వేద కళాశాలను ఏర్పాటు చేయడానికి కృషిచేసిన ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్కు ప్రత్యేక కృతజ్ఞతలను వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్లు తోపాటు జిల్లా అఓపా ఇంచార్జ్ అన్న లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌జిజిఓఎస్ నూతన కమిటీ ఏర్పాటు

**- జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎన్జీవో హెూం లో ఏపీ ఎన్జీజిఓఎస్ నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, జిల్లా ట్రెజరీ అధ్యక్షులు ఫరూక్ అహ్మద్, జిల్లా ట్రెజరీ కోశాధికారి అనంతయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ప్రకటించారు. ఈ కమిటీలో చైర్మన్గా డి. శంకర్ నారాయణ, వైస్ చైర్మన్ 1గా ఎస్. హరీష్ రావు, వైస్ చైర్మన్-2 గా ఎస్ సురేష్ నాయక్, కన్వీనర్ గా డి. శ్రీనివాసులు, క్యాషియర్ గా సి కృష్ణప్ప, ఈసీ మెంబర్ గా శ్రీ వెంకటరమణ, శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి ను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి చంద్రమోహన్, ఉపాధ్యక్షులు రవికుమార్లు మాట్లాడుతూ ఈ నూతన కమిటీలో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ ఉద్యోగుల యొక్క సమస్యల పరిష్కారానికి కీలకపాత్ర వహించాల్సిన అవసరమెంతైనా ఉందని వారు తెలిపారు. ఏదైనా ఉద్యోగ సమస్యల్లో అవసరాలు ఏవైనా ఉంటే జిల్లా కమిటీని నేరుగా సంప్రదించవచ్చునని తెలిపారు. తదుపరి నూతన కమిటీకి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన కమిటీ చైర్మన్ శంకర్ నారాయణ మాట్లాడుతూ గత కమిటీలో ఎన్నో సమస్యలు పెండింగ్లో ఉన్నాయని, వాటిని అన్నింటిని జిల్లా కమిటీ సహాయ సహకారములతో ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. నా అనుభవంలో వివిధ ప్రభుత్వ ఉద్యోగాల సమస్యలను పరిష్కరించేందుకు నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, నా అండదంటలు కూడా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత, ఇదివరకు రావలసిన బకాయిల విషయంలో కూడా తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం జిల్లా కమిటీ వారు, స్థానిక ప్రభుత్వ ఉద్యోగులు, బంధుమిత్రులు అందరూ కలిసి నూతన కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పెన్షన్ అసోసియేషన్ అధ్యక్షుడు చలపతి తో పాటు వివిధ ప్రభుత్వ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమావేశానికి అధికారులు రావాలి - డిఎల్డిఓ

**-సమావేశానికి డుమ్మా కొట్టిన ఆర్టీసీ, విద్యుత్ శాఖ అధికారులు**




**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల సర్వసభ్య సమావేశానికి డివిజనల్ స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని కళ్యాణదుర్గం డివిజన్ అభివృద్ధి అధికారి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మూడు నెలలకు ఒకసారి మండల అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించేందుకు ఏర్పాటుచేస్తే మండల సర్వసభ్య సమావేశం మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలపరిషత్ అధ్యక్షురాలు కమలనాగరాజు అధ్యక్షతన ఎంపీడీవో హరికృష్ణబాలాజీ సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళ్యాణదుర్గం డివిజినల్ అభివృద్ధి అధికారి నాగేశ్వరరావు, కంబదూరు ఐసిడిఎస్ సిడిపిఓ వనజక్కమ్మ, జడ్పిటిసి రాధాస్వామి, తహసిల్దార్ శ్రీనివాసులు హాజరయ్యారు. మండలంలోని పలుశాఖల అధికారులు సమావేశానికి హాజరుకాలేదు. ప్రధాన సమస్యలు ఉన్నఆర్టీసీ తో పాటు ఎక్సైజ్, అటవీ, విద్యుత్ శాఖ అధికారులు డుమ్మా కొట్టారు. ఐసిడిఎస్ సిడిపిఓ మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. మండల పరిధిలోని మహంతపురం గ్రామంలో స్మశానవాటిక లేక అనేకమంది ఇబ్బందులు పడుతున్నారని అధికారులు స్మశానవాటికకు స్థలం కేటాయిస్తే తనసొంత నిధులతో బౌండ్రి ట్రాంచ్ ఏర్పాటు చేస్తానని ఎంపీటీసీ ఈరన్న అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. మహిళ స్వయంశక్తి సంఘాల అభివృద్ధిలో భాగంగా ఆహార ఉత్పత్తుల తయారీకి బ్యాంకు రుణాలకోసం మహిళలకు అవగాహన కల్పిస్తున్నామని, అలాగే పిఎస్జీవై ఇన్సూరెన్సును ప్రతి ఒక్కరూ తీసుకోవాలని, మహిళా సంఘాలసభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించే విధంగా అనిమేటర్స్, సీసీల ద్వారా మహిళలను చైతన్య పరుస్తున్నట్లు వెలుగు ఏపిఎం సర్దానప్ప తెలిపారు. మండలంలో 24కోట్లు అభివృద్ధి పనుల కోసం నివేదికలు పంపామని మండల కేంద్రంలో రెండుకోట్లతో వేస్తున్న సిమెంటు రోడ్డు పనులను నాణ్యతగా తయారయ్యాలా చూస్తామని సంబంధిత అధికారులు తెలిపారు. వర్షాలతో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆరోగ్యశాఖ సిబ్బంది తెలియజేశారు. మండల పరిధిలోని ఆపిలేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల సమస్యలు ఎదుర్కొంటున్నారని సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు భీంరెడ్డి, సర్పంచులు మారుతీశ్వరి, మమత, మహాదేవి, జగన్, ప్రభాకర్, గంగాధర, ఎంపీటీసీలు బసవరాజు, కవిత అనేకమంది ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సమావేశం వాయిదా

**- మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ఈ నెల 30వ తేదీ నిర్వహించాల్సిన కౌన్సిల్ సమావేశము కొన్ని అనివార్య కారణముల వలన నవంబర్ ఒకటవ తేదీ నాటికి వాయిదా వేయడం జరిగిందని పురపాలక సంఘ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ ధర్మారం ఎమ్మెల్యే, మంత్రి అశోక్ కుమార్ యాదవ్ బిజీ షెడ్యూల్ ఉన్నందున కౌన్సిల్ సమావేశమును మున్సిపల్ చైర్ పర్సన్ అనుమతితో నవంబర్ ఒకటవ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించబడునని వారు తెలిపారు. కావున కౌన్సిలర్లు అందరూ కూడా సకాలంలో హాజరు కావాలని వారు కోరారు.

## ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించండి



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలంలోని కోగిర, కంబాలపల్లి, శాపురం, తదితర గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కంబాలపల్లి, తెదేపా సర్పంచ్ మంజు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని మార్లు సర్వసభ్య సమావేశాలలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని తెలిపారు. కో ఆప్షన్ మెంబర్ షఫీ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీటీ ఇంజక్షన్లు కరువయ్యాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వైస్ ఎంపీపీ హరిత అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో రామకుమార్ మాట్లాడుతూ ఎంపీపీ చంద్రశేఖర్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ ప్రగతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**-మాజీ ఎమ్మెల్యే కేతిరెడి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఒకటవ వార్డు గూడ్ సెట్ కొట్టాలకు చెందిన మందల మల్లికార్జున భార్య మందల మీనాక్షి ఇరువురు 10రోజుల వ్యవధిలో మృతి చెందారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబంలో మీకు ఏ కష్టం వచ్చినా అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా నింపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సెల్‌ఫోన్ల రికవరీలో 10 వేల మైలురాయి దాటిన అనంత పోలీసులు..

- జిల్లా ఎస్పీ పి.జగదీష్ మార్క్ ... సెల్ ఫోన్ల రికవరీలో దేశంలోనే అనంత పోలీసులు టాప్
- ఇప్పటి వరకు జిల్లా పోలీసుశాఖ అందజేసిన మొబైల్ ఫోన్లు 10,195... వీటన్నింటి విలువ సుమారు రూ 18.85 కోట్లు
- అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో రికవరీ మొబైల్ ఫోన్ల మేళా...
- రూ.3.45 కోట్ల విలువ చేసే 1309 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ మంగళవారం రూ. 3.45 కోట్లు విలువ చేసే 1309 సెల్ ఫోన్లను బాధిత ప్రజలకు అందజేశారు. జిల్లాలో ప్రజల మొబైల్ ఫోన్లు చోరీకు గురై అవి ఇతర రాష్ట్రాలకు చేరినా రికవరీలో రాజీపడని జిల్లా పోలీసులు. ఇప్పటి వరకు అందజేసిన 10,195 మొబైల్ ఫోన్లలో అనంతపురం జిల్లావాసులకు- 6504, శ్రీ సత్య సాయి -1012, కర్నూలు- 589, కడప-401, చిత్తూరు-92, గుంటూరు-81, తిరుపతి-55, నెల్లూరు-53, తూర్పు గోదావరి-38, ప్రకాశం-36, కృష్ణ-35, పశ్చిమ గోదావరి-33, విజయవాడ-28, విజయనగరం-21, కాకినాడ-18, శ్రీకాకుళం-15, ఏలూరు-12, ఒంగోలు-09, విశాఖపట్నం-07... మరియు కర్నాటక -415, తెలంగాణ-385, కేరళ-93, తమిళనాడు-71, మహరాష్ట్ర-60, పశ్చిమ బెంగాల్ -39, ఉత్తరప్రదేశ్ - 19, బీహార్-15, అస్సాం-13, రాజస్థాన్-11, ఒడిస్సా-09, గుజరాత్-08, మధ్యప్రదేశ్-05, హర్యాన-03, జమ్ము కాశ్మీర్-03, ఛత్తీస్ ఘడ్-02, జార్కండ్-02, డెహ్రాడూన్-01, డిల్లీ-01, పంజాబ్ -01.. 26-06-2022 వ తేదీన జిల్లా పోలీసుశాఖ చాట్ బాట్ సేవలు ప్రారంభించి చోరీకి గురైనా లేదా మిస్సయిన మొబైల్ ఫోన్లను రికవరీ చేసి ప్రజలకు అందజేయడం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు రికవరీ చేసి అందజేసిన 10,195 ఫోన్లలో దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాలలోని బాధితులకు ముట్టజెప్పిన ఫోన్లు 1156... మన రాష్ట్రంలోని 19 జిల్లాల బాధితులకు అందజేసినవి 2,535... రికవరీ చేసి అందజేసిన మొబైల్ ఫోన్లు ధర రూ. 499 నుండీ రూ 1,41,000/- వరకు ఉన్నాయి. సెల్ ఫోన్ దుకాణం నిర్వాహకులైనా, వ్యక్తులైనా ఎవరైనా సరే అపరిచితులు అమ్మే ఫోన్లను కొనుగోలు చేయొద్దని ఎస్పీ సూచన చేశారు. అమ్మేవారు పరిచయస్తులైనా సరే బిల్లులు, సంబంధిత మొబైల్ ఫోన్ వివరాలు కల్గిన బాక్సు ఉంటేనే కొనండి అని తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రదేశాలలో మోసపు మాటలతో నమ్మబలికే వారి పట్ల ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అపరిచితులతో ఫోన్ కొనడం వల్ల ఇటు సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు... అటు కొన్న వ్యక్తి కూడా నష్టపోతాడని గుర్తించి దూరంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లు తస్కరించే వారిపై ప్రత్యేక నిఘా వేసిన జిల్లా పోలీస్ ... చాట్ బాట్ సేవల ద్వారా బాధితులకు న్యాయం చేస్తున్న అనంత పోలీసులు. ఫోన్ చోరీకి గురైనా మిస్ అయినా చాట్ బాట్ లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న CEIR ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. CEIR లో ఎలా నమోదు చేసుకోవచ్చో చాట్ బాట్ లో సూచనలు కూడా చేశాం.

వెంటనే సిమ్, IMEI నంబర్లను బ్లాక్ చేస్తారు. దీనివల్ల సదరు మొబైల్ నంబర్ , మొబైల్ ఫోన్ లో ఉన్న విలువైన సమాచారం దుర్వినియోగం కాకుండా ఉండే వీలుంటుంది. ప్రజలు పోగొట్టుకున్న సెల్ ఫోన్లు జవాబుదారీగా అందించేందుకు కృషి చేసిన జిల్లా పోలీస్ సైబర్ విభాగం సి.ఐ షేక్ జాకీర్ , సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ తెలిపారు.

బిల్లు లేకుండా సెల్ ఫోన్ అమ్ముతామంటు నమ్మబలికే వ్యక్తులు మరియు సెల్ ఫోన్ దుకాణాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రాంతాలలో అనుమానాస్పదంగా సంచరించే వారిపై సమీపంలోని



పోలీసు స్టేషన్ కు లేదా డయల్ - 100/112 కు సమాచారం చేరవేయాలని విజ్ఞప్తి చేశారు. మీ సెల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా చోరీకు గురైనా ఈకింద కనపరిచిన లింక్స్ ఓపెన్ చేసి సమాచారం పొందుపరచండి....

నూతన యాప్ " అఫెండర్ సర్వేలెన్స్ " ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ ఈసందర్భంగా జిల్లా ఎస్పీ నూతన యాప్ "అఫెండర్ సర్వేలెన్స్ " ఆవిష్కరించారు. రౌడీషీటర్లు, కిరాయి హంతకులు, ప్రాపర్టీ అఫెండర్స్, హంతకులు, తదితర నేరస్తుల కదలికలపై నిఘా ఉంచి పర్యవేక్షించడానికి ఈ యాప్ పోలీసులకు దోహదపడుతుంది. జనం రద్దీగా ఉన్న ప్రాంతాలలో ఏవైనా నేరాలకు ఒడిగట్టాలనుకున్నా, రాత్రిళ్లు అనుమానాస్పదంగా నేరాల చేసేందుకు తిరుగుతున్నా ఈ యాప్ లోని ఫేస్ రికగ్నేషన్ వల్ల బయటపడిపోతారు. ఈ యాప్ ను రూపొందించిన మణికంఠ గౌతంను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈకార్యక్రమాలలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, టి.వెంకటేశ్వర్లు, రవిబాబు, శ్రీనివాస్, రామకృష్ణుడు, మహబూబ్ బాషా, సి.ఐలు ధరణీకిశోర్, క్రాంతికుమార్, షేక్ జాకీర్, ఇస్మాయిల్, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులను

# పరామర్శించిన మనోహర్..

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల శివారు పట్నం స్టేషన్ పరిధి లోని నాగారెడ్డిపల్లి సమీపాన జాతీయ రహదారిపై మంగ ళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిగా, గాయపడిన బాధితులను ధర్మవరం నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు పరామర్శిం చారు. తీవ్ర గాయాలు పాలైన వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని అధికారులకు తెలియ జేసినట్లు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ తెలిపారు. మంగళ వారం ఉదయం నాగారెడ్డిపల్లి సమీపాన జాతీయ రహదారిలో కదిరి నుండి మలక వేముల వైపు ప్రయాణికులతో వస్తున్న ఆటో, అనంతపురం వైపు నుండి కదిరివైపు వెళుతున్న కారు ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న నల్లమాడకు చెందిన విష్ణువర్ధన్ (20) అక్క డికక్కడే మృతిచెం దగా ఆటోలోని మరో అయిదు మంది తీవ్ర గాయాల పాలయ్యా రని, కారులో ప్రయా ణిస్తున్న సిఐ అరుణ్ భాష తీవ్ర గాయాల న్నారు.

ప్రమాద సంఘటన సమాచారం తెలుసు కున్న పరిటాల శ్రీరామ్ దిగ్భ్రాంతి ప్రకటించారని బాధితులకు మెరుగైన వైద్యసాయం అందించాలని, ఆదేశించారన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టా మని బాధితులకు మెరుగైన వైద్య సాయం అందించడా నికి 108 వాహనంలో తరలించడం జరిగిం దని సీఐ శ్యామారావు తెలిపారు.

# అనారోగ్యంతో తెదేపా నాయకుడు మృతి

## - నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఉప్పిడిపల్లి గ్రామానికీ చెందిన తెలుగు దేశం పార్టీ సినియర్ నాయకుడు నరసప్ప అనారోగ్యంతో బాధపడుతు మంగళవారం మృతి చెందారు . ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల ఉప్పిడిపల్లి గ్రామానికి వెళ్ళి నరసయ్య భౌతిక కాయానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో పునీత్‌రాజ్‌కుమార్ వర్ధంతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,: ప్రముఖ కన్నడ నటుడు ప్రజా సేవకుడు పునీత్ రాజ్ కుమార్ 2021 సంవత్సరం శివ ఐక్యం చెందిన విషయం విధితమే వారిని స్మరించుకుంటూ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి ఒక్క సంఘ సేవకుడు పునీత్ రాజ్ కుమార్‌ని ఆదర్శంగా తీసుకోవాలని, 26 అనాథాశ్రమాలు, 25 పాఠశాలలు, 16 వృద్ధాశ్రమాలు, 19 గోశాల 1800 మంది విద్యార్థులు చదివిస్తున్నారని, ఇక మైసూర్‌లో బాలికా విద్యార్థినులను జాగ్రత్తగా చూసుకునే శక్తిధామ అనే పెద్ద సంస్థ ఏర్పాటు చేసి ఎంతోమంది మహిళలను తమ కాళ్ళ మీద తాము నిలబడే విధంగా చేశారని పునీత్ రాజ్‌కుమార్ రీల్ హీరో కాదని రియల్ హీరోని అన్నారు..ఆయన ఆత్మకు శాంతి కలగాలని మనసారా ఆకాంక్షిస్త నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ సభ్యులు రాఘవేంద్ర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మెదడులో స్ట్రోక్స్ అందుకే వస్తాయి: డా. జాషువా కాలెబ్

## - అక్టోబర్ 29న అంతర్జాతీయ బ్రెయిన్ స్ట్రోక్స్ దినోత్సవం

## - డాక్టర్ జాషువా కాలెబ్ కె సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ కిమ్స్ సవీరా హాస్పిటల్, అనంతపురం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అక్టోబర్ 29వ తేదీని ప్రతి సంవత్సరం పక్షవాత దినోత్సవంగా నిర్వహిస్తారు. ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లో ఈ జబ్బును గురించి అవగాహన కలిగించటం. ఈ సంవత్సరం థీమ్ Stroke Day Theme,Greater than Stroke active Challenge

పక్షవాతం వచ్చినప్పుడు రక్త సరఫరా ఆగిపోవడం వలన ప్రతి నిమిషం 1.9 మిలియన్ల నరాలు మెదడులో చనిపోతూ ఉంటాయి , దీని వలన రోగి యొక్క అవయవాలు అచేతనం కావడం జరుగుతుంది.

### పక్షవాతం లక్షణాలు, సులువుగా గుర్తించడం

బిఈఎఫ్ ,ఏ ,ఎస్,టి అనే పదమును ఉపయోగిస్తారు. బి అనగా బ్యాలెన్స్ అంటే నడుస్తున్నప్పుడు అదుపుతప్పడం. ఈ అనగా ఐస్ అంటే చూపులో కలిగే లోపం. ఎఫ్ అనగా ఫేస్ అంటే మూతి వంకర పోవడం, ఏ అనగా ఆర్మ్స్ అనగా చేతులు మరియు కాళ్లు చచ్చుపడటం. ఎస్ అనగా స్పీచ్ అనగా మాట తడబాటు పడడం. టి అనగా టైమ్ అంటే సమయం యొక్క ప్రాముఖ్యత. పక్షవాతం వచ్చినప్పుడు వీటిలో ఏదో ఒక లక్షణం ఉన్నపాటున రావడం జరుగుతుంది.

పక్షవాతంను త్వరితముగా గుర్తించడం అత్యంత ప్రాముఖ్యమైన విషయం. ఎందువల అనగా లిమొదటి 4.5 గంటలు చాలా ప్రాముఖ్యం, నూతన చికిత్సా విధానాలైన థ్రాంబోలైసిస్ లేదా థ్రాంబెక్టమీ ద్వారా మనిషి పూర్తిగా కొలుకోనుటకు అవకాశం ఉంటుంది. ఇందున మొదటి 3 గంటలలో థ్రాంబోలైసిస్ ద్వారా చికిత్స చేసినట్లైతే వ్యక్తి కొలుకునే అవకాశం ఎక్కువగా వుంటుంది. పక్షవాతం వచ్చిన వెంటనే పక్షవాతంకు వైద్యం అందించడానికి కావాల్సిన అన్ని సదుపాయాలు కలిగిన వైద్యశాల చేరుకోవడం అత్యంత ప్రాముఖ్యమైన విషయం. ఇలా చేయడం ద్వారామొదటి 4.5 గంటలలో ప్రాముఖ్యమైన సమయం వృథా కాకుండా వెంటనే చికిత్స చేయవచ్చు. తద్వారా రోగి తోందరగా కొలుకొనుటకు అవకాశం ఎక్కువగా ఉంటుంది. పక్షవాతం బారిన పడకుండా ఉండుటకు కరకాలైన. బిపి, షుగర్,కొలెస్ట్రాల్ , ఉభయ కాయం, మరియూ మద్యపానం,ధూమ పానం వంటి అలవాట్లు ఉన్నవారు వైద్య పరవేక్షణలో ఉండడం, ప్రతి రోజు వ్యాయామం చేయడం, సరైన ఆహారం తీసుకోవటం వంటి అలవాట్లను అలవరుచుకోవడం ద్వారా ఈ వ్యాధిని అరికట్టవచ్చు. ఈ ప్రపంచ పక్షవాత దినత్సవం రోజు విద్యావంతులైన ప్రజులు ఈ జబ్బు గురించి మరియు నూతన వైద్య విదానాలైన థ్రాంబోలైసిస్ మరియు థ్రాంబెక్టమి వంటివాటి గురించి అవగాహన కలిగి ప్రజలు అనాగరికమైన నాటు వైద్యం ద్వారా ఆరోగ్యం పాడుచేసుకోకుండా సరియైన మార్గంలో నడిపించడం విద్యావంతులైన వారందరి కర్తవ్యం.

### కిమ్స్ సవీరా హాస్పిటల్‌లో స్ట్రోక్ చికిత్స

కిమ్స్ సవీరా హాస్పిటల్ ఒక స్ట్రోక్ రీడీ సెంటర్, ఇక్కడ 150 కంటే ఎక్కువ మందికి తక్షణ చికిత్స (థ్రాంబోలైసిస్) అందించి, 30 నిమిషాల లోపల వైద్యం అందించడంలో రికార్డు స్థాయి విజయాన్ని సాధించాము.

అధికారులు ప్రజలకు అందుబాటులో

# ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలి

## ఎంపీపీ ప్రజాప్రతినిధులు




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎంపీపీ ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మంగళవారం వివిధ సమస్యలపై సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీపెద్దన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ అధికారి మాట్లాడుతూ మండలంలోని 10 గ్రామాలలో తాగునీటి సమస్య తీర్చేందుకు ప్రభుత్వం 20 లక్షలు నిధులు మంజూరు చేశారని, గ్రామాలలో వాటర్ హెడ్ ట్యాంకుల 15 రోజులకు ఒక్కసారి శుభ్రపరచాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ప్రభుత్వ వైద్యశాలలో అల్ట్రా స్కానింగ్ కోసం గర్భిణీ స్త్రీలు పట్టణాలకు పోకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యం ఉందన్నారు. తహసిల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలు బాల్య వివహాలు చేసినచో అలాంటి వారికి రేషన్ కార్డు మంజూరు చేయమన్నారు. మండల రైతు సమస్యలను తీర్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్ అండ్ బి అధికారులు మాట్లాడుతూ మండలంలోని రోడ్ల మరమ్మత్తుల గాను టెండర్లు పిలవడం జరిగిందన్నారు. ఆ పనులు సొల్లాపురం నుండి బెలుగుప్ప వరకు ప్యాచ్ వర్క్ గాను 46 లక్షలు, గుండ్లపల్లి నుండి గొల్ల వరకు 30 లక్షల రూపాయలు బెలుగుప్ప నుండి రామసాగరం గాను నాలుగు లక్ష రూపాయలు రోడ్డు మరమ్మత్తుల పనులకు టెండర్లు పిలవడం జరిగిందని అన్నారు. రైతులకు 9 గంటల విద్యుత్ ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు, ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బంది పడుతున్న కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు డ్రైనేజీ నిర్మించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, అంగన్వాడి వర్కర్స్ విధులకు సక్రమంగా రావటం లేదని ఎప్పుడొస్తున్నారు ఎప్పుడు పోతున్నారో, సమయం పాలన పాటించడం లేదని అధికారులను ప్రశ్నించారు. అలాగే గంగవరం సెక్టార్ సూపర్వైజర్ ఎన్ని సర్వసభ్య సమావేశాలు నిర్వహించిన, సమావేశాలకు రాకుండా డుమ్మా కొడతానని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కు తెలిపారు. స్పందించిన అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని సూపర్వైజర్ పై జిల్లా అధికారులకు నివేదికలు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న వైస్ ఎంపీపీ పుష్పావతి, తహసిల్దార్ షర్మిల, ఎంపీడీవో లక్ష్మి నారాయణ, ఎంఈఓ మల్లారెడ్డి, ఈఆర్డ నాగేశ్వరరావు, ఏఓ పృథ్వి సాగర్, విద్యుత్ అధికారి గంగాధర ,డాక్టర్ కార్తీక్ రెడ్డి ఆర్డబ్ల్యూ జెఈ హర్షవర్ధన్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీలు ప్రజాప్రతినిధుల టిడిపి మండల కన్వీనర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, సునీల్ మరియు ఎంపీటీసీలు సర్పంచులు గ్రామ సచివాల సిబ్బంది వీఆర్వోలు పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.




హంద్రీనీవా, తుంగభద్ర ఎగువ కాలువల ఆధునీకరణకు...

# బడ్జెట్లో నిధులు కేటాయించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తెదేపా కూటమి ప్రభుత్వం నవంబర్ నెలలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో హంద్రీనీవా కాలువ ఆధునీకరణకు రూ.2వేల కోట్లు, తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణకు రూ.500కోట్ల నిధులు కేటాయించి, తక్షణమే పనులు ప్రారంభించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ అన్నారు. మంగళవారం కర్నూలు జిల్లా పందికోన నుంచి ఉరవకొండ కొరకు అందేనీవా కాలువను వారు పరిశీలించారు. అనంతరం స్థానిక ఐదు కల్లు సదాశివ భవన్ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్ తో కలిసి కె. రామకృష్ణ మాట్లాడారు. అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి తాగునీరు, తాగునీటిని అందించేందుకు ఇంజనీర్ శివరామ కృష్ణయ్య డిజైన్ చేసిన హంద్రీనీవా కాలువ నిర్మాణానికి దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. 1995 సంవత్సరంలో హంద్రీనీవా పనులకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉరవకొండలో శంకుస్థాపన చేసినట్లు గుర్తు చేశారు. పనులు ప్రారంభమై మూడు దశాబ్దాలు గడిచిందని, ప్రభుత్వాలు సైతం మారుతున్నప్పటికీ కాల్వ పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడం మన దురదృష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది బడ్జెట్లో నామమాత్రంగా నిధులు కేటాయించడం వలన ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం జరుగుతున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులు నిర్మించే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అందరిని ఒక కాలువ పూర్తయితే రాయలసీమ జిల్లాలో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు, 30లక్షల మందికి తాగునీటిని అందించే అవకాశం ఉన్నట్లు చెప్పారు. హంద్రీనీవా కాలువలు వెడల్పు చేసి ఆరువేల క్యూసెక్కుల నీటిని తీసుకొస్తానని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 10000 క్యూసెక్కుల నీటిని తీసుకొస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోటీపడి హామీ ఇచ్చారని, అయితే కాలువ వెడల్పుకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం జిల్లా ప్రజలను మోసగించడమేనని విమర్శించారు. అవసరమైనంత నీరు అందుబాటులో ఉన్న ఆలూరు, గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ కు నీరు అందక రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారని చెప్పారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని, హెచ్.ఎల్.సి, హంద్రీనీవా కాలువల ఆధునీకరణ పనులకు నిధులు కేటాయించి, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కోరారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు గతంలో హెచ్ ఎల్ సి ఆధునీకరణ కోసం పాదయాత్ర చేసినట్లు, వారు ఆధునీకరణ పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అందరిని ఒక కాలువ ఆధునికరణ, డిస్ట్రిబ్యూటరీల నిర్మాణానికి సంబంధించి అడ్డంకులు ఇతర సమస్యలను అందరినీవా కాలువ ఇంజనీర్లు రాఘవేంద్ర, ప్రవీనులతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి కాటమయ్య, బండి రామకృష్ణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున, జిల్లావ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీనివాసులు, ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, పార్టీ నాయకులు సుల్తాన్, చెన్నరాయుడు, నారాయణమ్మ, మల రాయుడు, గన్నే మల్లేసి, పురిడి తిప్పయ్య, ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుల్లాయి స్వామి తదితరులు పాల్గొన్నారు.







# ఆయిల్ ఫామ్ తోటల సాగుకు..

## అన్ని రకాల ప్రోత్సాహం

## ఆయిల్ ఫామ్ సాగుతో రైతుకు మేలైన దిగుబడి

ఉరవకొండ, మేజర్ న్యూస్ :

**తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి అందించే ఆయిల్ ఫామ్ తోటల సాగు వైపు రైతులు తమ దృష్టి సారించాలని, సాగుకు ప్రభుత్వం తరపున అన్ని రకాల ప్రోత్సాహం అందుబాటులో ఉంటుందని ఉద్యాన శాఖ అధికారి నెట్టికంటయ్య, ఆయిల్ ఫామ్ ఏరియా మేనేజర్ సుమంత్ తెలిపారు.**

మండల పరిధిలోని నింబగల్ గ్రామ రైతు మూర్తి స్వామి తన సొంత పొలంలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటించగా ఉద్యాన శాఖ అధికారి నెట్టికంటయ్య ఆయిల్ ఫామ్ ప్రతినిధులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. సాగుకు అనుకూలమైన అన్ని రకాల నేలల్లో ఆయిల్ ఫామ్ తోటల పెంపకానికి అవకాశం ఉందని తెలిపారు.

భారతీయ ఆయిల్ ఫామ్ పరిశోధన సంస్థ వారి సాంకేతిక సహకారంతో వ్యాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేసే రైతులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాల కల్పనకు తోడ్పాటు అందిస్తుందని రైతులకు భరోసా కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన 4 ఏళ్లు దాటిన అనంతరం కాపు మొదలై తదనంతరం మూడు దశాబ్దాల పాటు నిరంతర దిగుబడితో గణనీయమైన నిరంతర ఆదాయం సమకూరుతుందని చెప్పారు. ఆయిల్ ఫామ్ నూనె పంట అన్ని మార్కెట్లలో ఎప్పుడు డిమాండ్ ఉన్న పంట అని అన్నారు. ఎకరాకు 50 మొక్కలు సాగు చేయాలని, మొక్కలు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ మొక్కలు మన దేశంలో అందుబాటులో లేవని, విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. థాయిలాండ్, ఇండోనేషియా దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు గుర్తు చేశారు.

ఆయిల్ ఫాం సాగు తుఫాను, వడగండ్ల వానలు, ప్రకృతి వైపరీత్యాలకు సైతం తట్టుకుంటుందని , తెగల్లు, చీడపీడలు ఇతర పంటలతో పోల్చుకుంటే చాలా తక్కువ అని తెలిపారు. నీరు నిలవని లోతైన ఒంద్రు నేలలు, అధిక సేంద్రీయ పదార్థం కలిగి నీరు తేలికగా ఇంకిపోయే గుణం కలిగిన నేలలు ఆయిల్ ఫామ్ తోటల సాగుకు అనుకూలమని చెప్పారు. పంట అధిక దిగుబడి కి సమృద్ధిగా నీరు అవసరమని , వేసవికాలంలో కూడాసాగు నీరు పుష్కలంగా అందించే బోరు బావుల కింద ఆయిల్ ఫామ్ మొక్కలు సాగు చేయడం మేలన్నారు. పంట సాగు చేసిన మూడు సంవత్సరాల వరకు అదనపు ఆదాయం కోసం పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, పసుపు, నువ్వులు, జామ అరటి, శనగ, కంది , మిరప, పొగాకు, మినుము, పెసర, కూరగాయలు అంతర పండుగ వేసుకునే వెసులుబాటు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇతర పంటలతో పోలిస్తే వ్యవసాయ కూలీల అవసరం చాలా తక్కువని, ఒక కూలితో 15 నుంచి 20 ఎకరాలు సాగు చేసుకోవచ్చని తెలిపారు.

నేరుగా రైతుల నుంచి కంపెనీవారు ఆయిల్ ఫామ్ గెలలను రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని నింబగల్ గ్రామ రైతు మూర్తి స్వామి తన 11 ఎకరాల సొంత పొలంలో 540 మొక్కలు పెంచేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వం నుంచి రైతుకు ఒక హెక్టార్ కు రూ.5250ల చొప్పున మొక్కల నిర్వహణకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. రైతుకు నాలుగేళ్లపాటు వరుసుగా ఇలాంటి ప్రోత్సాహం అందించనున్నట్లు వివరించారు. అంతర పంట సాగులో భాగంగా రైతుకు అదనంగా హెక్టారు కు మరో రూ.30వేల అదనపు ప్రోత్సాహం కూడా ఉంటుందన్నారు.

నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం పి. సి ప్యాపిలి గ్రామానికి చెందిన రుద్రయ్య గౌడ్ 2.60 ఎకరాల్లో, అదే గ్రామానికి చెందిన రామన్న గౌడ్ 2.80 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటల పెంపకానికి ముందుకొచ్చినట్లు గుర్తు చేశారు. ఆయిల్ ఫామ్ తోటల పెంపకానికి మరింత మంది రైతులు ముందుకు రావాలని ఉద్యాన శాఖ అధికారి నెట్టికంటయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫార్మ్ క్లస్టర్ ప్రతినిధులు శ్రీకాంత్, ఏకాంత్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో నాకోసం పని చేయకపోయినా..

# టిడిపి వారంతా నా వారే!!

- కొన్ని కారణాలతో నాకు సహకరించకపోయి ఉండొచ్చు - అయినా నేను అవి మనసులో పెట్టుకోలేదు
- టిడిపి నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి కీలక వ్యాఖ్యలు
- అర్బన్ నియోజకవర్గ నాయకులతో సభ్యత్వ నమోదు పై సమావేశం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** గడిచిన ఎన్నికల్లో నాకోసం పనిచేసినా.. చేయకపోయినా.. టిడిపిలో ఉన్న వారంతా నా వారేనని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. టిడిపి సభ్యత్వ నమోదు పై ఆయన అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో పార్టీ కీలక నాయకులతో సమావేశం నిర్వహించారు. ఉదయం, సాయంత్రం రెండు విడుతలుగా ఈ సమావేశం జరిగింది. అర్బన్ నియోజకవర్గానికి చెందిన కీలక నాయకులంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దగ్గుపాటి కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్టీ కోసం ఎంతో కష్టపడి పని చేశారని.. చాలామంది కేసులు కూడా ఎదుర్కొన్నారని.. అయితే అనుకోని కారణాలతో వారు కొంచెం స్తబ్ధతగా మారారని అన్నారు. కొత్తగా వచ్చానని నాకు కొందరు సహకరించలేదని.. మరికొందరు సహకరించి గెలిపించారని అయినా నేను ఎవరిని వేరు భావంతో చూడటం లేదన్నారు. పార్టీలో గత కొన్ని రోజులుగా కష్టపడిన వారంతా నా వారేనని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం పార్టీ అధిష్టానం మనపై టీడీపీ సభ్యత్వ నమోదు అనే ఒక పెద్ద బాధ్యతను పెట్టిందని దగ్గుపాటి అన్నారు. నాయకులంతా కష్టపడి పని చేసి సభ్యత్వ నమోదులో చురుగ్గా పాల్గొనాలన్నారు. మీ డివిజన్లో ఎంత మంది ఓటర్లు ఉన్నారో.. అందులో మూడో వంతు మందితో సభ్యత్వం తీసుకునే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఇప్పటికే గడిచిన ఎన్నికల్లో మనకు మూడవ



వంతు పైగా ఓట్లు వేశారని.. ఈ ప్రభుత్వంతో పాటు పార్టీపై సానుకూలంగా ఉన్న వారితో సభ్యత్వం నమోదు చేయించాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ దీనిని బాధ్యతగా తీసుకోవాలన్నారు. టిడిపి సభ్యత్వ నమోదు ఉంటేనే భవిష్యత్తులో ఎలాంటి పదవులు అయినా వస్తాయన్నారు. మరోవైపు గతంలో టిడిపి సభ్యత్వ నమోదు తీసుకొని అనుకోని కారణాలతో చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా నిలిచిందన్నారు. వారి పిల్లల చదువులు, ఉద్యోగాల బాధ్యత ఎన్టీఆర్ ట్రస్టు తీసుకుందని గుర్తు చేశారు. పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని... మనం అనుకున్న లక్ష్యం చేరే విధంగా ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. మనమంతా కార్యకర్తలను కలుసుకునేందుకు ఇదో మంచి అవకాశమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## ఫెన్సింగ్ పోటీలలో భాష్యం విద్యార్థికి రజతం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు ఈనెల 24,25 వ తేదీలలోనంద్యాల జిల్లాలో నిర్వహించిన ఫెన్సింగ్ పోటీల లో భాష్యం స్కూల్ విద్యార్థి కరణం స్నేహిత్ సింహ రజత పతకం సాధించి విజేతగా నిలిచారు. ఈ అబ్బాయి 2023వ సంవత్సరంలో చిన్న వయసులో నీటిలో ఎక్కువ సమయం తేలియాడే చిన్నపిల్లవాడిగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డును కైవసం చేసుకున్నాడు. విజేతను భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ విద్యార్థిని క్రీడల్లో ప్రోత్సహిస్తున్న విద్యార్థి యొ క్క తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల రాయలసీమ జోన్ జెడ్ఈవో అనిల్ కుమార్, అనంతపురం జిల్లా జోన్ జెడ్ఈఓ రవివర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ విద్యార్థిని అభినందిం చారు. విజేతలను మొమెంటో, మెడల్ అందజేసి అభినందించారు.

## సచివాలయంలో శునకం



నల్లచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని సచివాలయం 2 లో శునకాలు యథేచ్ఛగా సేద తీరుతున్నాయి. కార్యాలయం తెలిసినప్పటి నుంచి ముగిసే వరకు శునకాలు అక్కడేతిష్టవేసి సేద తిరుతున్నాయి. కార్యాలయంలో కంప్యూటర్లు, ముఖ్య మైన కాగితలు సచివాలయంలో ఉంటాయి. శునకాలు వాటినికొరికి పాడు చేసినా, అనేక అవసరాలు నిమిత్తం సచివాలయంకు వచ్చే ప్రజలపై దాడి చేసి గాయపరిస్తే దిక్కు ఎవరు అని ప్రజలు భయందోనలకు గురి అవుతున్నారు. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న సంబధిత అధికారి ఇంకనైనా మేల్కొనరా అని ప్రజలు అనుకుం టునట్లు సమాచారం.

## సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మంగళవారం ఎంపీడీఓ రఘునాథ్ గుప్త ఆధ్వర్యంలో. పంచాయతీ కార్య దర్శులకు, సచి వాలయ సిబ్బంది సెన్స్ స్ సర్వే పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యాప్తంగా నవంబర్ 3 నుండి ప్రారంభం కానున్న సర్వేలో సిబ్బంది పాటించావాల్సిన నియమాలు, సర్వే విధివిధానలు పై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి రామకృష్ణ, అన్ని సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సత్య సాయి జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా విద్యార్థి నాయకుడు కుర్లపల్లి కృష్ణమూర్తి...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : బహుజన విద్యార్థి సంఘం నాయకుడిగా విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేసిన కుర్లపల్లి కృష్ణమూర్తిని సత్య సాయి జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియమించారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి అత్యధిక గృహంలో తోటి విద్యార్థి నాయకులు పాపిరెడ్డిపల్లి పృథ్వీ, జనసేన సిద్దు, సివి వినోద్ కుమార్ తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి కృష్ణమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## అత్యవసర మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

తాడిపత్రి మేజర్ న్యూస్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు అత్యవసర కౌన్సిల్ సమావేశం నేడు బుధవారం ఉదయం 11గం లకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ సభ్యులతో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మండలంలో ఎమ్మెల్యే పర్యటన

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో బుధవారం ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి ప్రారంభించినట్లు మండల నాయకులు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని వాల్మీకి విగ్రహాన్ని సైతం ఎమ్మెల్యే మాజీమంత్రి ఆవిష్కరించడం జరుగుతుందని మండల తెదేపా నాయకులు తెలిపారు. కార్య క్రమానికి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు.

## పంటల బీమా ప్రీమియం రైతులు చెల్లించాలి

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా రవి సీజన్లో వేరుశనగ వరి టమోటా పంటలు సాధించే రైతులు పంట బీమా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకటరమణ ఆచారి తెలిపారు. వరికి డిసెంబర్ లోపు, వేరుశనగ టమోటా పంటలకు డిసెంబర్ 15 లోపు నమోదు చేసుకోవాలన్నారు. వారికి 630, వేరుశనగకు 480, టమోటా పంటకు 1600 ప్రీమియం రైతులు చెల్లించాల న్నారు. మీసేవ, సచివాల యాల్లో భీమా ప్రీమియం చెల్లించవచ్చని మండలంలోని రైతులు అవకాశాన్ని సద్వినిగం చేసుకో వాలని యువకోరారు.

## రేషన్ కార్డుదారులు ఉచిత గ్యాస్ సద్వినియోగం చేసుకోండి

### - తహశీల్దార్ శోభా సువర్ణమ్మ

తనకల్లు, మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రారంభించిందని, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉచిత గ్యాస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసు కోవాలని తహసిల్దార్ శోభా సువర్ణమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఉచిత సిలిండర్ సెల్ ఫోన్ ద్వారా గాని గ్యాస్ ఆఫీస్ లో గాని బుకిం గ్ చేసుకునే సౌకర్యం కలదు, లబ్ధిదారుడి సెల్ నెంబర్ కు ఎస్ఎం ఎస్ వచ్చిన తర్వాత ఆన్ లైన్ లో గ్యాస్ సిలిండర్ ధరను చెల్లిం చాలి. 48 గంటలలో లబ్ధిదారుడి ఖాతాలో సబ్సిడీ జమ చేయడం జరుగుతుంది. నవం బర్ 31 నుండి నాలుగు నెలలకు ఒక గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, అలా సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉపయోగించుకోవచ్చు అన్నారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ఉన్న వారు కేంద్ర ప్రభుత్వం రూ. 351లు జమ చేస్తుంది. మిగిలిన డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుం ది అని తెలిపారు. ఇంటిలో ఎన్ని గ్యాస్ కనెక్షన్లు ఉన్నా ఒక కనెక్షన్ కు మాత్రమే ఈ పథకము వర్తిస్తుం దన్నారు. కావున ఈ పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరూ ఉచిత గ్యాస్ వినియోగించు కోవాలన్నారు.

## లోగో ఆవిష్కరణ




కదిరి, మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా నవంబర్ 19 నుంచి 21వ తేదీ వరకు కదిరి పట్టణంలో నిర్వహించే మహాసభలకు సంబంధించి లోగోను నాయకులు ఆవిష్క రించారు. ఇందులో ప్రధానంగా ఎనిమిది డిమాండ్లకు పరిష్కరించాలని కోరుతూ ఈ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ రాజేష్, సత్యసాయి జిల్లా కార్యదర్శి ప్రదీప్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు అభి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ సద్వినియోగం చేసుకోండి

### - తహశీల్దార్ రవికుమార్



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు దీపావళి కానుకగా అందిస్తున్న ఉచిత గ్యాస్ పథకాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ రవికుమార్ కోరారు. తాసిల్దార్ మాట్లాడుతూ నేటి నుండే ఉచిత గ్యాస్ కొరకు బుక్ చేసుకో వచ్చుని, దీపం పథకంలో భాగంగా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా లభిస్తాయిని, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు పుస్తకంతో ఈ కేవైసీ చేయించుకున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ జమవుతుందని, ప్రజలు గమనించి బ్యాంకు ఖాతాకు ఆధార్ లింకు చేయిం చుకొని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాల్సిందిగా తహసిల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పార్టీ కోసం కష్టపడిన ఎస్సీ,ఎస్టీ కార్యకర్తలకు ప్రాధాన్యత

## -ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు కృతజ్ఞతలు తెలిపిన ఏపీ ముత్యాలు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా టిడిపి బలోపేతానికి, కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన ఎస్సీ,ఎస్టీ నాయకులు, కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనుల్లో కాంట్రాక్ట్, నామినేటేడ్ వర్కులు కేటాయించి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రాధాన్యత కల్పించారని దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాప్తాడు నియోజకవర్గంగా అన్ని మండలాలు, గ్రామాల్లో పరిటాల కుటుంబంపై అనేక ఏళ్లుగా ఎస్సీ,ఎస్టీ నాయకులు, కార్యకరలు, ప్రజలకు ప్రత్యేక అభిమానం ఉందని తెలిపారు. ఇందుకు కారణం పరిటాల రవి ఉన్నప్పుడు ఆయన చేసిన మంచి పనులు, చేసిన సహాయం అని తెలిపారు. ఇప్పుడు పరిటాల సునీతమ్మ, ఆమె కుమారులు,కుటుంబంపై ఎస్సీ,ఎస్టీ ప్రజలు అదే ప్రేమను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆ కుటుంబం కూడా ఎసీ,ఎస్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లాప్పుడు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీ కోసం గ్రామాలు, మండలాల్లో ఎవరైతే ఎస్సీ,ఎస్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడ్డారో వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం వివిధ అభివృద్ధి పనుల్లో పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ వర్కులు ఇచ్చి ప్రాధాన్యత కల్పించడంపై ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు ఏపీ ముత్యాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆ కుటుంబానికి ఎస్సీ,ఎస్టీ నియోజకవర్గ ప్రజలు ఎల్లాప్పుడు అండగా నిలుస్తారని ఏపీ ముత్యాలు తెలిపారు.

# పేద కుటుంబానికి నిత్య సురభి చేయూత..

## రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ..




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం వారి ఆధ్వర్యంలో పేద కుటుంబానికి ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళి సాయం అందించారు. అనంతపురంలోని ఆదర్శనగర్ లో నివసిస్తున్న సరోజమ్మ, నాగేంద్ర దంపతు లకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు యశ్వంత్ కుమార్ ఆరోగ్య పరిస్థితి బాగాలేదు, నరాల బలహీనత వల్ల రెండు కాళ్లు పనిచేయవు నడవలేడు సొంతంగా తన పనులు తాను ఏమి చేసుకోలేరు. వారి ఆర్థిక పరిస్థితులు ఇబ్బందిగా ఉన్నాయి. రోజు కూలి పని చేసుకుని జీవిస్తున్నారు. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మల మురళి మాట్లాడుతూ.. మన ట్రస్టును ఆశ్రయించడం ద్వారా మన ట్రస్ట్ సభ్యులు మా తమ్ముడు ఆర్.శ్రీనివాసులు వారి సతీమణి శ్రీలక్ష్మి వారి పెళ్లి రోజు సందర్భంగా ఈ కార్యక్రమంకు డీజీఎం హుబ్లీ ఎయిర్ పోర్ట్ ఆర్.శ్రీనివాస్ రెండు నెలలకు సరిపడా 36 నిత్యవసర వస్తువులు ఇవ్వడానికి సహకరించారన్నారు. నేను అన్ని చోట్లకి వెళ్లలేను అందరికీ సహాయం చేయలేను, వీలున్న ప్రతి ఒక్కరూ సాటివారికి సహాయం చేయాలని కోరారు. అవసరంలో ఉన్న వారికి సహాయం చేయండి. ఆపదలో ఉన్న వారిని ఆదుకోండి. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టండి. ఇదే నా విన్నపం. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# నైపుణ్య గణనపై శిక్షణ కార్యక్రమం

కదిరి టౌన్, మేజర్ న్యూస్: కదిరి పట్టణ సమీపంలోని గట్ల వద్దనున్న ఎంపీడీవో కార్యాలయం నందు మంగళవారం నైపుణ్య గణన 2024 మండల స్థాయి సచివాలయం ఉద్యోగులకి డిఎల్డి ఓ పోలప్ప శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ నైపుణ్య గణన యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ప్రణాళిక బద్ధంగా నవంబర్ ఆఖరిలో లోగా 100 శాతం నమోదును పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన యానిమే టర్లకు నమోదు ప్రక్రి య జరుగు సమ యంలో సచివాలయ ఉద్యోగులకు సహకారం అందించాలన్నారు. అలాగే ప్రజలు సర్వే జరుగు సమయంలో ఓటిపి మరియు వారి యొక్క బయోమెట్రిక్ గుర్తులు ఇవ్వడానికి ఎటువంట ఇబ్బంది పడనవసరం లేదని తెలియజేశారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# సివిల్ సప్లై హమాలీలకు దసరా బోనస్, కూలి రేట్లు పెంచాలి

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పౌరసరఫరాల శాఖ పరిధిలో మండల లెవెల్ స్టాక్ పాయింట్లలో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న హమాలీలకు దసరా బోనస్ కూలి రేట్ల పెంపు వెంటనే అమలు చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి అశ్వర్థ నాయక్ కు సిఐటియు ఆధ్వర్యంలో హమాలీ సంఘం నాయకులు మంగళవారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం రాష్ట్రవ్యాప్తంగా ఐదువేల మంది హమాలీలకు 2023 సంవత్సరం 31 తో ముగిసిందని, కొత్తగా 2024 జనవరి 1వ తేదీ నుండి అమలు చేయాలని, క్వింటాలు ప్రస్తుతం 25 రూపాయలు ఉందని, నిత్యవసర సరుకులు ధరలు పెరిగినందున ఆ కూలి హమాలీలకు గిట్టదని, 40 రూపాయ లకు పెంచాలని సిఐటియు అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో కోరారు. దసరాకి ఇవ్వవలసిన బోనస్ కూడా ఇంతవరకు ఇవ్వలేదని ఈనెల



31న దీపావళి ఉందని దీపావళి కైనా బోనస్ మంజూరు చేయాలని కోరారు. చాలీచాలని వేతనాలతో బతుకుతున్న సివిల్ సప్లై హమాలీలకు పెరిగిన ధరలకు అనుగు ణంగా కూలీ రేట్లు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ డెత్ క్లైములు మంజూరు చేయాలని కోరారు. సిఐటియు అనుబంధ సంఘం నాయకులు ఈ ఎస్ వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా , ఏ యం ఒ పి నాగేశ్వరరావు, అసిస్టెంట్ మేనే జర్ ఎండి కాసిం అసిస్టెంట్ నవీన్ కుమార్ సిఐటియు జిల్లా నాయకులు వెంకటేష్, సివిల్ సప్లై యూనియన్ జిల్లా కోశాధికారి రాందాస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాములు , సివిల్ సప్లై జిల్లా కార్యదర్శి నాగరాజు చుక్కలింగం ,జిల్లా కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పంటల సాగుపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం కల్లుమడి రైతు సేవ కేంద్రంలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకం గురించి రైతు సోదరులకు వ్యవసాయ అధికారులు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.గుత్తి సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట రాముడు,అనంతపురం డీఆర్సీ నుండి ఎడిఎ శైలజా కుమారి,ఎఓ శ్రీనివాసులు, ఎఈఓ ప్రసాద్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వరి సాగులో మెలకువలు, సాగు విధానాలు,తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు రావడానికి కారణాలను వివరించారు. వరిలో విత్తనశుద్ధి,ఒక రకానికి వేరొక రకానికి 3మీటర్లు దూరం పాటించి,తెగులు అగ్గి తెగులు నివారణకు 0.6 గ్రామ్స్ లీటర్ నీటిలో ట్రైక్లోజెల్ ను పిచికారి చేయాలని తెలియజేశారు. కాండం తొలుచు పురుగు నివారణకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ గుళికలును వేసుకోవాలని సూచించారు.ఎరువుల వాడకంపై రైతులకు వివరించారు. నత్రజని ఎరువులను అధికంగా వాడకూడదని సూచించారు.పొలం పిలుస్తోందని కార్యక్రమంలో



భాగంగా రైతులకు అంతరపంటలు, బార్డర్ క్రాప్ ,ట్రాప్ క్రాప్ ,పంటల వేసుకొని వాటి ఉపయోగాలు తెలియచేశారు.ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ చర్యల గురించి రైతులకు తెలియజేశారు. కల్లుమడిలో ఓ రైతు వారి పూర్వీకుల నుండి చెన్నంగి వడ్లు సాగు చేస్తున్నామని అధికారులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్,ఎఈఓ అక్కమ్మ,ఎంపిఈఓలు ఆది నారాయణ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పండ్లతోటలపై రైతులకు అవగాహన..

## - హాజరైన వ్యవసాయ అధికారి వీరభద్ర రెడ్డి - మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప

**మడకశిర, మేజర్ న్యూస్:** ఆర్డిటి ఎకాలజీ అకార్న్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులకు పండ్ల తోటల పై మంగళవారం శిక్షణ కార్యక్రమం స్థానిక పట్టణంలోని వెలుగు కార్యాలయం వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అగ్రికల్చర్ స్పెషలిస్ట్ వీరభద్రారెడ్డి, మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప హాజరైనారు. అనంతరం కార్యక్ర మంలో భాగంగా వీరభద్ర రెడ్డి మాట్లా డుతూ, రైతులు పండ్ల తోటలు పెంపకం, ఆగ్రో ఫారెస్ట్రీ ఉన్న రైతులకు ఉపయోగాలు ను గురించి ఆయన రైతులకు వివరించారు. అదేవిధంగా రైతులు చింత మామిడి, నేరేడు, జామ, సపోటా, ఉసిరి వంటి పండ్ల తోటలపై పలు జాగ్రత్తల గురించి రైతులకు ఆయన సలహాలు సూచనలు అందజేశారు. అదేవిధంగా పండ్ల తోటలకు మందుల పిచికారి, తోటల కత్తిరింపులు వంటి అంశా లపై రైతులకు వీరభద్రారెడ్డి అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ సుందర్ రాజు మాట్లాడుతూ, ప్రస్తుతం ఉపాధి హామీ పథకంలో భాగంగా 19 రకాల పండ్ల తోటల మొక్కలు పంపిణీ చేస్తున్నామని, వాటికి మూడు సంవత్సరాల వరకు అవసరమైన నిధులను ఉపాధి హామీ పథకం నుండి




ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుంద న్నారు. అదేవిధంగా పొలాలలో కందకాల ను రైతులు ఏర్పాటు చేసుకోవాలని ,అదేవిధంగా రైతులు భూమిని ఏ విధంగా చేసుకోవాలని రైతులకు ఆయన సూచించారు. ఫారం ఫాండ్లను ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భ జలాలను పెంచవ చ్చునని ఆయన తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న కంది పంటకు మందులు పిచికారి చేసుకునే విధానం గురించి ఆయన రైతులకు తెలిపారు., ప్రతి ఒక్కరు ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవా లని, క్రాప్ లోన్ తీసుకునే ముందే ఇన్సూరెన్స్ రావాలంటే బ్యాంకులో ఏ పంటకు ఇన్సూరెన్స్ అవసరమో ఆ పంటకే నమోదు చేసుకోవాలని ,ఆ పంట సమయంలో ఏమైనా నష్టపోతే దానికి సంబంధిత ఇన్సూరె న్స్ కంపెనీ వారు చెల్లించడానికి అర్హత కలిగి ఉంటారని ఏవో తిమ్మప్ప రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఫీల్డ్ సూపర్వైజర్స్ ఎల్లప్ప ,రమేష్ ,రైతులు, కౌన్సిల్ మెంబర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పప్పుశనగ విత్తుకు ప్రస్తుత వాతావరణం అనుకూలం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పప్పుశనగ విత్తనం విత్తుకోవడానికి ప్రస్తుత వాతావరణం అనుకూలంగా ఉంటుందని ఉరవకొండ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్. పద్మజ, మండల వ్యవసాయ అధికారి జి. శుభకర్ రైతులకు అవగాహన కల్పించారు. మండల పరిధిలోని నెరమెట్ల గ్రామ పొలంలో పప్పు శనగ విత్తును ఏ డి ఏ పద్మజ, ఏవో శుభకర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పప్పు శనగ సాగులో అనుసరించాల్సిన మెలుకువలను వివరించారు. ట్రైకోడర్మా విరిడి తో విత్తనాన్ని శుద్ధి చేసి పప్పుశనగ విత్తుకోవాలని రైతుకు సూచించారు. ఎకరాకు 40 కేజీల విత్తనం విత్తుకుంటే పంట ఆశాజనకంగా ఉండి, అధిక దిగుబడి కి అవకాశం ఉంటుందని తెలిపారు. పంట సాగుకు అవసరమైన సలహాలు సూచనలు చేశారు. మొక్కజొన్న పంట కోత ప్రయోగాలు నెరమెట్ల గ్రామ పొలాల్లో ఏడీఏ పద్మజ, మండల వ్యవసాయ అధికారి శుభకర్ రైతుల సమక్షంలో పంటకోత ప్రయోగాలకు చర్యలు చేపట్టారు. మంగళవారం వ్యవసాయ సిబ్బంది తో కలిసి రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంట దిగుబడి లెక్కించారు. గ్రామానికి చెందిన ఆర్. పెద్ద వెంకటరెడ్డి తన సొంత పొలంలో సాగుచేసిన మొక్కజొన్న పంటను తొలగించి దిగుబడిని లెక్కించారు. 5×5 మీటర్ల విస్తీర్ణంలో



ఉన్న మొక్కజొన్న పంటను తొలగించి లెక్కించగా 12.100 కేజీల దిగుబడి వచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా మరో మహిళా రైతు ఆదిలక్ష్మి తన సొంత పొలంలో సాగుచేసిన మొక్కజొన్న పంట దిగుబడి లెక్కించారు. 5×5 విస్తీర్ణంలో ఉన్న మొక్కజొన్న తొలగించి లెక్కించగా 13.400 కేజీల దిగుబడి వచ్చినట్లు ఏవో శుభకర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది గంగాధర్, చిక్కన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పీడీఎస్‌యూ విద్యార్థి ఉద్యమం చారిత్రాత్మకం

## – జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్

కనేకల్లు, మేజర్ న్యూస్ : విజయవాడలో నవంబర్ 5న జరుగు పీ.డీ.ఎస్.యూ అర్థ శతాబ్ధోత్సవ సభలను జయప్రదం చేయండి కణేకల్ మండల కేంద్రం జూనియర్ కళాశాల నందు పి డి ఎస్ యు 50వసంతాల సభను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సభకు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా పిడిఎస్యు జిల్లా మాజీ అధ్యక్షులు జిసి ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్, టౌన్ అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ పీ డీ ఎస్ యూ విద్యార్థి ఉద్యమం ద్వారానే అనేక విద్యార్థి హక్కులను సాధించామన్నారు. 1975లో జరిగిన రమేజాబి ఘటనపై ఈ డి ఎస్ యు ఉద్యమించిన ఫలితంగానే మహిళలను అరెస్టు చేస్తే సాయంత్రం 6 గంటల్లోపు విడుదల చేయాలనే చట్టం వచ్చిందన్నారు. విద్య కార్పొరేటీకరణ, కాషాయీ కరణకు వ్యతిరేకంగా పిడిఎస్యు విద్యార్థి సంఘం పోరాడుతుం దన్నారు. గతంలో క్యాపిటేషన్, మేనేజ్మెంట్ ఫీజులకు వ్యతిరేకంగా చేసిన పోరాటం ద్వారా ప్రభుత్వాలే కూలిపోయాయి అన్నారు. కామ్రేడ్ జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, రంగవల్లి, కోల శంకర్, స్నేహలత, మారోజు వీరన్న లాంటి అమరవీరుల స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని ఆశించారు. నవంబర్ 5న విజయవాడలో జరిగే 50వ అర్థ శతాబ్ద సభలును విజయవంతం చేయాలని, విప్లవ విద్యార్థి వీరుల స్ఫూర్తితో శాస్త్రీయ విద్య, కామన్ విద్యా విధానం, సమ సమాజం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. పీడీఎస్‌యూ కేవలం విద్యారంగ




సమస్యల పరిష్కారం కోసమే పరిమితం కాకుండా సమాజంలో సమూలమైన మార్పు తేవడానికి పోరాటం చేస్తుందన్నారు. అమ్మాయిలపై దాడులకు వ్యతిరేకంగా, విద్యార్థుల హక్కుల కోసం డిమాండ్ల సాధన కోసం నిత్యం పోరాటం చేస్తుందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అక్రమంగా తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చిందని వాటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా విస్తృతంగా అర్థ శతాబ్ధోత్సవ సభలు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ కమిటీ సభ్యులు తేజ కాలేజ్ కమిటీ సభ్యురాలు ప్రగతి, మహీంద్రా, గంగరాజు, ఆనంద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్‌లోనే ఖాతాదారులకు భద్రత..

## – మేనేజర్ ఉమాకాంత్



**మడకశిర, మేజర్ న్యూస్:** ప్రస్తుత కాలం లో బ్యాంక్ లో అకౌంట్ లేని వారు ఉండరని మడకశిర యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఉమాకాంత తెలిపారు. స్థానిక పట్టణంలోని యూనియన్ బ్యాంక్ లో మంగళవారం మేనేజర్ తన బ్యాంక్ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అందులో భాగంగా మా యూనియన్ బ్యాంకుకు ఖాతాదారులు ఎటువంటి లంచాలు ఇవ్వకూడదన్నారు. యూనియన్ బ్యాంక్ లంచం తీసుకోకుండా బ్యాంకు ఖాతాదారులకు చేస్తున్న సేవలు గొప్పవని అని మేనేజర్ ఉమాకాంత్ తెలిపారు. బ్యాంకు సేవలు ఎంత ముఖ్యమైన ప్రజలందరికీ తెలుసని, ఇటువంటి సర్వీసులు ఖాతాదారులకు అందించడే యూనియన్ బ్యాంకు లక్ష్యమని ఆయన అన్నారు. ప్రధానమంత్రి ఫిజికల్ ఇండియా పేరుతో నగదు రహిత బదిలీలను ప్రోత్సహిస్తున్నారని ఇలాంటి నగదు రహిత లవా దేవిలు జరగాలంటే బ్యాంకులో ప్రజలకు కచ్చితంగా అకౌంట్ ఉండాలన్నారు.ఇలాంటి బ్యాంకులో యూనియన్ ప్రపంచవ్యాప్తంగా టాప్ మూడో స్థాన లలో ఉందంటే యూనియన్ బ్యాంకు సిబ్బంది ఖాతాదారులకు నిరంతరం అందిస్తున్న సేవలె కారణమని మేనేజర్ ఉమాకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ఉమాకాంత్, అసిస్టెంట్ మేనేజర్ చరణ్, ఫీల్డ్ ఆఫీసర్ మీనాక్షి, క్యాషియర్ బోస్ , బ్యాంక్ ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ అటాచ్మెంట్ క్యాంప్‌నకు ఎస్.ఎస్.బి.ఎన్ విద్యార్థులు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కేంద్రంలోని ఎస్ ఎస్ బి ఎల్ విద్యార్థులు ఆర్మీ అటాచ్మెంట్ క్యాంప్ ( సికింద్రాబాద్) ట్రెక్కింగ్ క్యాంప్ ( అరకు) లో పాల్గొన్నారు. అక్కడ తమ కళాశాల విద్యార్థులు బ్రౌన్జ్, సిల్వర్ మెడల్స్ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రాజు తెలిపారు. అందులో భాగంగా శ్రీనాథ్ పోస్టర్ మేకింగ్ లో పాల్గొని బ్రౌన్జ్ మెడల్ సాధించగా.. కె కృష్ణ కాంపిటీషన్లో సిల్వర్ మెడల్ సాధించాడు. గణేష్ రెడ్డి డిబేట్ కాంపిటీషన్ లో విన్నర్గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రభాకర్ రాజు ప్రెసిడెంట్ రమణారెడ్డి కరస్పాండెంట్ పిఎల్ఎన్ రెడ్డి సెక్రటరీ నిర్మలమ్మ గవర్నమెంట్ కౌన్సిల్ సభ్యులు ఎర్రి స్వామి, రవీంద్ర ఎన్సిసి ఆఫీసర్ మురళి విద్యార్థులను అభినందించారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును సద్వినియోగం చేసుకోండి

## – తెలుగుదేశం పార్టీ నాయకులు



శెట్టూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మంగళవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కళ్యాణ దుర్గం శాసనసభ్యులు ఆ మిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కుబేర్ యాదవ్, యాటకల్లు మాజీ ఎంపీటీసీ చిత్తయ్య, బెస్త ఆంజనేయులు, బోయ రామంజి, దొనతిమ్మ ఆధ్వర్యంలో మంగంపల్లి గ్రామం నందు ప్రారంభించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కుటుంబాలు ఇబ్బందులు పడకూడదనే మంచి ఉద్దేశంతో 100 రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల రూపాయల బీమా ఉపాధి వైద్య విద్యతోపాటు మట్టి ఖర్చులకు గాను నగదు అందజేయడం జరుగుతుందని అన్నారు సభ్యత్వం నమోదు చేసుకుంటే కార్యకర్తలకు లబ్ధి చేకూర్తుందని రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చరిత్ర సృష్టించేలా పాల్గొని విజయవంతం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వ్యభిచార గృహంపై దాడులు అనంతపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వారికి రాబడిన సమాచారం మేరకు ఎస్సై విజయ్ భాస్కర్ నాయుడు సిబ్బంది కలిసి అనంతపురం టౌన్ తపోవనం శివాలయం సమీపంలో గట్టు చప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న ఒక మహిళను ఆమెతోపాటు మరొక వ్యక్తిని మరియు ఒక విటుడిని అదుపులోకి తీసుకొని వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళ పైన, మరొక ఇద్దరు వ్యక్తులుపైన అనంతపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడమైనది అనంతపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఇన్స్పెక్టర్ వారు హెచ్చరిక జారీ చేసినారు.



నూతనంగా డీఈఓగా బాధ్యతలు స్వీకరించిన ప్రసాద్‌బాబు మంగళవారం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

అనంతపురం విద్య, మేజర్‌న్యూస్ :